ప్రజాభూమి

## మహారాష్ట్రలో రైలు ప్రమాదం.. ఆరుగురు మృతి

జలగావ్ : మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. జలగావ్ జిల్లాలో కర్ణాటక ఎక్స్ ప్రెస్ ఢీకొట్టడంతో పలువురు మృతి చెందారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో మంటలు చెలరేగాయన్న వదంతులతో ప్రయాణికులు చైన్ లాగి కిందికి దిగారు. పట్టాలు దాటుతున్న ఆ ప్రయాణికులను మరో ట్రాక్‌పై వస్తున్న కర్ణాటక ఎక్స్ ప్రెస్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న రైల్వే అధికారులు వెంటనే స్పందించి, ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హైకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జిల నియామకం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

హైకోర్టుకు కొత్తగా ఇద్దరు అడిషనల్ జడ్జిలను నియమించారు. ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా అవధానం హరిహరనాథ శర్మ, డాక్టర్ యడవల్లి లక్ష్మణరావులను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు కేంద్ర లా అండ్ జస్టిస్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అవధానం హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు ఏపీ హైకోర్టు అడిషనల్ జడ్జిలుగా రెండేళ్ల పాటు కొనసాగుతారు. వీరిద్దరినీ అదనపు జడ్జిలుగా నియమించాలన్న ప్రతిపాదనకు జనవరి 11న జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజయం ఆమోదం తెలిపింది.

## బిజెపికి షాక్ ఇచ్చిన నితీష్ కుమార్

పాట్నా : బిజెపికి బీహార్ సిఎం నితీష్‌కుమార్ గట్టి షాక్ ఇచ్చారు. మణిపూర్‌లో బిజెపి నేతృత్వంలోని బీరెన్‌సింగ్ ప్రభుత్వానికి నితీష్ తమ మద్దతు ఉపసంహరించుకున్నారు. 2022 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మణిపూర్‌లో జెడియు ఆరు స్థానాల్ని గెలుచుకుంది. అయితే కొన్ని నెలలకే ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఐదుగురు బిజెపిలో చేరారు. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో జెడియుకి ఒకేఒక్క ఎమ్మెల్యే మాత్రమే మిగిలారు. తాజాగా బీరెన్ సింగ్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు నితీష్ కుమార్ వెల్లడించారు. అయితే మద్దతు ఎందుకు ఉపసంహరించుకున్నారనే విషయంపై స్పష్టత లేదు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న జెడియు.. మణిపూర్‌లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంతో ఉపసంహరించుకోవడం పట్ల రాజకీయంగా చర్చనీయాంశమైంది.

## శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

-నేరాలపై నిఘా నేత్రం...!

-'సురక్ష' కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం ఎమ్మెల్యే వసంత!



ప్రజాభూమి ప్రతినిధి, జి.కొండూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో 'సురక్ష' కార్యక్రమంలో భాగంగా 2025 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం సాయంత్రం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత, డీజీపీ ద్వారకా తిరుమలరావు,విజయవాడ సీపీ శరాజశేఖర్ బాబు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), సహచర ఎమ్మెల్యేలు కొలికపూడి శ్రీనివాసరావు , గద్దె రామ్మోహన్, శ్రీ యలమంచిలి సుజనా చౌదరి, శ్రీ బొండా ఉమామహేశ్వరరావు , శ్రీ శ్రీ రాం రాజగోపాల్ తో కలసి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తమ పోలీసింగ్ ఇవ్వడానికి విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. శాసన వ్యవస్థ, పోలీసు వ్యవస్థ కలసి పనిచేస్తే ఏ విధంగా ఉంటుందో అని చెప్పడానికి విజయవాడ పోలీస్ కమిషనరేట్ ఒక నిదర్శనం అన్నారు. ట్రాఫిక్ విషయంలో కూడా మెరుగైన చర్యలతో ట్రాఫిక్ జామ్ కాకుండా, జంక్షన్ల క్రాసింగ్ల వద్ద ఎక్కువ సమయం పట్టకుండా చర్యలు తీసుకున్నారన్నారు.అలాగే విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుదన్నారు. పోలీసు శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. ప్రజలను రక్షించడంలో డ్రోన్స్, సీసీ కెమెరాల వంటి నూతన టెక్నాలజీ వినియోగం అవసరం అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయటంలో పోలీసులు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






## పలాస రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని మృతదేహం

ప్రజాభూమి పలాస:



పలాస రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తిని మంగళవారం రాత్రి రైలు ఢీకొని మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఎస్ఎం తెలుసుకున్న పలాస జి ఆర్ పి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలి జి ఆర్ సి హెచ్ పి హరినాథ్ తెలిపారు మృతుడి వయసు 40-45 సంవత్సరాల మధ్య ఉంటుందని పేర్కొన్నారు వివరాలు తెలిస్తే జి అర్ పి పోలీసులకు తెలియజేయాలని కోరారు

## భాయ్ తలుచుకుంటే బోలెడు అక్రమాలు..

మొదటిపేజీ తరువాయి

అయితే ఇక్కడ కూడా ఓ బడా వ్యాపారి భవానిపురం ఏరియా ,బెజవాడ కార్పొరేషన్ పరిధిలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఇలాంటి పాటే కాకపోతే కొంచెం వేరే చరణంలో వినిపిస్తున్నాయి. ఇక్కడ దర్గా భూములు అభివృద్ధికి అండగా నిలుస్తున్నాయి. అయితే ఆ అభివృద్ధి ఎవరికంటే ఆ ఏరియా భాయ్ కి ఆ భాయ్ కి అండ దండగా ఉన్న అక్కడి నేతలకు.వీరందరి మీద ఈగ వ్రాల కుండా చూసుకునే కార్పొరేషన్ పై కన్నేసి కొల్లగొడుతున్న కొన్ని రకాల వాయిస్ లు .ఆ వాయిస్ లు వినెటట్లు చేసి విచ్చలవిడిగా అక్రమ నిర్మణాలకు అండగ ఉండటం అసత్యమని తెలిసినా ఆ మాట అంటే ఆపై వారు చేసే అసత్యపు పనులకు అడ్డుకోలేని వారు ఇలా కలిసి చక్కగా కిల్లి వేసుకుని ఏ భాయ్ ఎక్జడున్నాయి ఖాళీ స్థలాలు.. చటుక్కున రా పుటుక్కున ప్లాన్ వస్తుంది.. ఈ ప్లాన్ భలే చీపురా భాయ్..ఈ ప్లాన్ కోసం మనమొక ప్లాన్ వేద్దాం భాయ్ ...ఈ ప్లాన్ గరిభోడీకి ఇవ్వరురా భాయ్.. .మన కిల్లి ఉంటే ఇక అంతా లొల్లి నే భాయ్..భాయ్ కి సలామ్ కోట్టక పోతే ఇంకో కిల్లి వేసుకుని కానీ ప్రచారం చేద్దాం భాయ్ ..ఇదే మంచి తరుణం ఈ ప్రసాదాలు ఎంతో చీఫ్ రా భాయ్... ఇప్పుడే అసత్యపు పనులు చేసి అప్పనంగా దోచుకుందాం ..రా భాయ్.. .మనము భాయ్...కూటమి వచ్చిన కుట్రలకు తావేలేదు భాయ్...ఇక్కడ ఉండేదంతా ఫ్యాన్ రా భాయ్ ఉండదురా భాయ్ ఉక్కపోత చల్లగా నొక్కేసి చెక్కేద్దాం చటుక్కున రా భాయ్ రేకుల షెడ్లు వేసేద్దాం అడ్డొస్తే అంతులేని అడ్డంగా ప్రచారం చేద్దామంటూ పాట వింటుంటే పురపాలక శాఖ లో ఇన్ని పాపాలు ఉన్నాయా అంటూ పుకార్లు షికార్లు చేస్తుంటే పక్కున నవ్వుతోంది బెజవాడ పట్టణం. ఇదంతా ఏమిటీ ఇంత విడ్డురం ఉందా అంటే వాస్తవ విషయాలు అక్కడి పరిస్థితి పట్టణ ప్రణాలిక తప్పుడు పోకడలు అక్రమ కట్టడాలు అన్ని చూస్తే అర్థమవుతుంది.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు హాయిగా జీవించడం అనేది వారికి ఉన్న స్వేచ్ఛ .అయితే ఈ స్వేచ్ఛ అనేది పేదవాడికయిన పెద్దోడికయిన ఒకేలా ఉంటేనే ప్రజాస్వామ్య వ్యవస్థ కు విఘాతం కలగదు. పేద పెద్ద తేడా లేకుండా ఉండగలిగిన దేశాలు ఎంతో అభివృద్ధి చెందుతుంటే పేదోడికి ఒకలా పెద్దోడికి ఇంకోలా ఉన్న మనము ఇలా పనికిమాలిన సమాజం లో బ్రతుకు తున్నామని అంటుండేది. ఇలా ఎందుకు అంటే ప్రజల రక్తాన్ని చెమట మార్చి చెల్లిస్తున్న పన్నులతో పట్టెడన్నము తింటూ పట్టణ ప్రణాళిక ను పక్కాగా అమలు చేయాల్సిన అధికారులు పాపపు సొమ్ము కోసం పనికిమాలిన పనులు చేస్తుంటే వారి పాపాలు పండక పోవా అన్నది ఆలోచన వస్తున్నాయి. మీరు నీతి గల అధికారులు అయితే అది అన్యాయం అయిన న్యాయం అయిన ఒకేలా ఉండితీరాలి. బోలెడు నిర్మాణాలు జరుగుతున్నాయి కొద్దో గొప్పో వెసులుబాటు ఇవ్వా కానీ కాసులిచ్చి నోడికి ఒకలా కాసులు తీసుకుని ఇంకోలా ఉంటేనే కట్టడాల వెనుక ఉన్న వారి కథలు వ్యథలుగా వస్తూ ఉంటాయి.ఇక భవానిపురం దర్గా భూముల వ్యవహారం చూస్తే కట్టడాలు కళ్ళకు అందంగా టైల్స్ లాగా నిగ నిగ లాడి పోతున్నాయి.కానీ ఆ కట్టడాల వెనుక ఉన్న కథలే అవినీతి కంపు కొడుతున్నాయి. కార్పొరేషన్ అవినీతి ,అండగా ఉంటారని ఓట్లు వేసి గెలిపించుకున్న కార్పొరేటర్ లు వీరితోనే అంట కాగుతూ అందరి కళ్ళల్లో కారం కొడుతుంటే ఈ కార్పోరేషన్ లో ఇంత కుళ్ళి పోయిన వ్యవస్థ ఉందా కూటమి ప్రభుత్వం కొంచమైన కన్నెత్తి చూస్తుందా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి అక్రమాలకు నిలయంగా మారిన భవానిపురం కట్టడాల కోసం పాపం కనీసం అర్ధ రూపాయి జీతం కూడా లేకుండా అవినీతి సొమ్మును అందరి దగ్గర దోచుకుని దాచుకుని తనకు అండ దండ అందించిన కార్పొరేటర్ లకు అతని అవినీతిని తమ కళ్లల్లో పెట్టుకుని ఎవరన్నా ప్రశ్నిస్తే కారుకుతలు కుస్తూ చూసుకున్న కాపలా కుక్కలు ఇలా చివరికి ఒక అవినీతి పరుడికి ఆర్భాటంగా అభినందన సభ పెట్టి గౌరవానికె అగౌరవం తీస్తే ఆ తరువాత వచ్చిన అధికారి అమ్మో ఆ అవినీతి అధికారే మంచోడు ఈ పిల్లన గ్రోవి వినలేమంటూ విస్తుపోతున్నారు. ఇది ఇక్కడి విచిత్ర చరిత్ర లో కొంత భాగం..

## గూగుల్ క్లౌడ్ విస్తరణకు ఏపీ అనుకూలం

దావోస్:- సర్వర్‌ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖపట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్య మంత్రి కోరారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకో వాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా వుంటుందని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మూడో రోజు పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు. గూగుల్‌తో ఇప్పటికే పలు ఒప్పందాలు : క్లౌడ్ ప్రొవైడర్‌లో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ 'డేటా సిటీ' ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ ఎంవోయూ కుదుర్చుకుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ (AI) వినియోగాన్ని అభివృద్ధి చేయ డానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందకు ఏపీ తో ఒప్పందం చేసుకుంది.

పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు

పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్య మంత్రి చంద్రబాబు చర్చలు జరి పారు. 'పెట్రోనాస్' మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యులస్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030 కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.13,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్య మంత్రి ఆహ్వానించారు.

పెప్సీకో అధిపతులతో సమావేశం

పెప్సీకో ఇంటర్నేషన్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఏపీసీఎన్ఎఫ్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయంలో ప్రతినిధి హమద్ అల్ మహ్మీద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్య మంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్య మంత్రి. ...స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ఎపికి రావాలని వారిని ఆహ్వానించారు.

## సీఐలకు త్వరలో డీఎస్పీలుగా పదోన్నతులు:డీజీపీ

ప్రజాభూమిప్రతినిధి,కర్నూలు:

సీఐలకు డీఎస్పీలుగా త్వరలో పదోన్నతులు కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమల రావు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంతి ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ ఉండాలని, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను అరికట్టాలని కర్నూలు జిల్లా పోలీసు యంత్రాం గానికి సూచించడం జరిగిందని తెలిపారు. బుధ వారం ఉదయం డీజీపీ ద్వారక తిరుమల రావు కర్నూలు జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని కేఎస్.వ్యాస్ ఆడిటోరియం దగ్గర పోలీసుల నుండి గౌరవందనం స్వీకరించారు. అనంతరం వ్యాస్ ఆడిటోరియం ఎదుట మొక్కలను నాటారు. అనంతరం పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించి మాట్లాడారు. సైబర్ నేరాలను కట్టడి చేయాలన్నారు. చిన్న పిల్లలు, మహిళలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టాలన్నారు.

పోలీసు బృందాలు ఏర్పాటు చేసి నేరాలను చేధిం చాలని అధికార సిబ్బందికి సూచిం చారు. నేరాల అదుపు క్రమంలో విస్తృతంగా సాం కేతిక టెక్నాలజీని వినియోగించాలన్నారు. అనంతరం డీజీపీని కర్నూలు రేంజ్ డీఐజీ, కర్నూలు జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించి, నటరాజ విగ్రహ జ్ఞాపికను అందజేశారు. అనంతరం డీజీపీ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏఎస్పీ ట్రైనీగా కర్నూలు జిల్లాలో పని చేశానన్నారు. ఏఎస్పీ ట్రైనీగా పని చేసిన విషయాలను, జ్ఞాపకా లను గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. నేరాలు అరికట్టడం , శాంతిభద్రతల పరిరక్ష ణ విష యాల గురించి జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లా పోలీసుల పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు.

కర్నూలు ఎస్పీ గా పనిచేస్తున్న జి.బిందు మాధవ్ ఐపియస్ కాకినాడకు బదిలీకావడం జరిగిందన్నారు. ఆయనతో కూడా మాట్లడడం జరిగిందన్నారు. కొత్తగా జరుగుతున్న నేరాల పట్ల, క్రైమ్ రివ్యూ విషయంలో టెక్నాలజీ వాడుకోవాలనే విషయా లను కేసులు త్వరితగతిన పురోగతి సాధించాలని జిల్లా పోలీసు అధికారులకు తెలిపారు. మ్యాన్ ఫవర్ తగ్గించి, సాంకేతికత పరిజ్ఞానం వినియోగిస్తూ కేసులు చేధించాలన్నారు. ప్రజలకు మేరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే పోలీసు యంత్రాం గం పని చేయాలని సూచించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్, కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ , హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ ఎం. మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, హేమలత, భాస్కర్ రావు, ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ, సిఐలు, ఆర్ ఐలు ఉన్నారు.





## రక్తదానం చేసిన పలాస ఎమ్మెల్యే దంపతులు


ప్రజాభూమి పలాస:



పలాస మండల కేంద్రానికి స్థానిక టిడిపి కార్యాలయంలో మరియు వజ్ర పుకొత్తూరు బేండి పంచాయతీ లో చేపట్టిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే శిరీష తో పాటు యువత రక్తదానం చేశారు బుధవారం జరిగిన ఈ శిబిరంలో భాగంగా బెండు పంచాయతీ యువత ముందుకు వచ్చి రక్తదానం చేశారు దీంతో స్ఫూర్తి పొందిన ఎమ్మెల్యే శిరీష ఆమె భర్త వెంకన్న చౌదరి రక్తదానం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం ద్వారా మరొకరికి ప్రాణదాత అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు అలాగే బెండిపంచాయతీ తెలుగుదేశం పార్టీక్లస్టర్ఇంచార్జ్కనితి సురేష్ మరియు కార్యకర్తలు యువత పాల్గొన్నారు రక్తదానం చేసిన యువతులకు ప్రశంసా పత్రాలను అందజేశారు

## పశువుల పాక కన్నా అద్వానంగా అంగన్వాడి కేంద్రం





ప్రజాభూమి పలాస:

శ్రీకాకుళం జిల్లా పలాస మండలం ఎంపీపీ గ్రామమైన మోదుగులు పుట్టి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం పశువులు పాక కన్నా అధ్వానంగా ఉంది కనీసం తలుపులు తడకలు లేకుండా ఇరుకైన ప్రదేశంలో ఐదుగురు చిన్నారులు ఎక్కడ చదువుతున్నారు.

అంగన్వాడీ కేంద్రంలోవీరితోపాటు ముగ్గురు గర్భిణీలు ఇద్దరు బాలింతలు వస్తూ ఉంటారు అదే ఇరుకైన గదిలో వంట సామాగ్రి తో పాటు నాడు నేడు సామగ్రి కూడా అక్కడే భద్రపరిచారు.

అక్టోబర్,



ప్రజాభూమి



# ప్రకృతి వ్యవసాయం దిశగా ముందడుగు వేయాలి

**- సాగు వ్యయం తగ్గించి, ఆదాయం పెంచే లక్ష్యంతో పొలం పిలుస్తోంది కార్యక్రమం**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సాగులో పెట్టుబడి వ్యయం తగ్గించి, ఆదాయం పెంచే లక్ష్యంతో పొలం పిలుస్తోంది పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంతో రైతులను చేయిపట్టి నడిపిస్తోందని... ఆరోగ్యానికి భరోసా కల్పించే ప్రకృతి వ్యవసాయం దిశగా ముందడుగు వేయాలని గు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం, దాములూరులో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ప్రస్తుతం వ్యవసాయం ఎలా ఉంది? సాగుచేస్తున్న పంటలు, ఉపయోగిస్తున్న ఎరువులు, వాటి లభ్యత తదితర వివరాలను రైతులను అడిగారు. తాము సాగు చేస్తున్న శెనగ పంట (జేజీ-11) రకం ఎండిపోయి, దిగుబడి చాలా తగ్గిపోతోందని, ఈ నేపథ్యంలో పంట మార్పిడికి నీటి వసతిని దాములూరు పంపింగ్ స్కీమ్ ద్వారా అందించగలిగితే మొక్కజొన్న, జొన్న వంటి పంటలు వేసుకునేందుకు వీలవుతుందని రైతులు అన్నారు. అదేవిధంగా కర్నూలు ఆధోని శనగ రకం (ఎన్బీఈజీ 452) అందించాల్సిందిగా కోరారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పశుగ్రాసం పెంపకం, గోకులం షెడ్స్, కిసాన్ క్రెడిట్ కార్డు, పశువైద్య శిబిరాల గురించి డా. శైలు మాధురి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భావితరానికి మంచి ఆరోగ్యం అందించేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. అదేవిధంగా అగ్రీ కనెక్ట్ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులను పొలానికి తీసుకెళ్లి ఇప్పటినుంచే నేల, పంటలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని, ఇందులో భాగంగా బుధవారం దాములూరు ఎంపీయూపీ స్కూల్ 8వ తరగతి విద్యార్థులను పొలానికి తీసుకెళ్లి శనగ పంటను చూపించడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీహెచ్ మధుసూదనరావు, మండల వ్యవసాయ అధికారి డి.శైలజ, గ్రామ వ్యవసాయ సహాయకుడు బి.నరేంద్ర కుమార్ నాయక్, గ్రామ రైతులు తదితరులు హాజరయ్యారు.

# పొగాకు ఉత్పత్తుల పైన నిషేదం విధించాలి: డా అడ్డాల

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




స్థానిక సత్వ దంత వైద్యశాల లోకాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన పొగాకు ఉత్పత్తులు మరియు మాదక ద్రవ్యాల వాడకం వలన కలుగు దుష్ప్రభవాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" పొగాకు ఉత్పత్తులు మరియు మాదకద్రవ్యాల పైన ప్రభుత్వం నిషేధం విధించాలని విజ్ఞప్తి చేసారు. పొగాకు మరియు గంజాయి ఉత్పత్తుల వినియోగాన్ని నిలిపివేసిన తర్వాత మొదటి 12 గంటల్లో మన శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు పెరుగుతాయని మరియు కార్బన్ మోనాక్సైడ్ స్థాయిలు తగ్గుతాయని అన్నారు. పొగాకు వినియోగానికి దూరంగా ఉంటే గుండెపోటును ఎదుర్కొనే ప్రమాదాన్ని తగ్గుతుందని తెలిపారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ మరియు మూత్రాశయం, గొంతు, రక్తం, గర్భాశయం, కాలేయం, నోరు, ప్యాంక్రియాస్, పెద్దప్రేగు మరియు ఇతర క్యాన్సర్లతో సహా అనేక ప్రాణాంతక వ్యాధులు ధూమపానంతో సంబంధం కలిగి ఉంటాయని. ఈ రోజు ధూమపానం మానేయడాన్ని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి, విధ్వంసకర అలవాట్ల నుండి విముక్తి పొందేందుకు సంబంధాలను చక్కదిద్దుకోవడానికి మరియు స్వీయ శుభ్రత కోసం సమయాన్ని వెచ్చించడానికి ఒక మార్గంగా ప్రోత్సహిస్తుందని అన్నారు. కాకినాడ ఐడిఎ సి డి హెచ్ కన్వీనర్ డా శ్రీవల్లి మాట్లాడుతూ" ధూమపాన రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. మీ పెదవులపై సిగరెట్ కంటే చిరునవ్వు చాలా అందంగా కనిపిస్తుందని ఎల్లప్పుడు అందంగా జీవించాలని ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా నాగేంద్ర డా సిరాజ్ డా పద్మావతి ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి.**



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

22వ రాష్ట్ర మహాసభ ల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఏ ఐ రాష్ట్ర అధ్యక్షలు పరుచూరి రాజేంద్ర బాబు,వై ఎఫ్ ఫిబ్రవరి 6-9 తేదీలలో శ్రీకాకుళం లో జరుగుతున్న అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర 22వ మహాసభల ను జయప్రదం చేయాలని ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు కోరారు. కాకినాడ లో రాష్ట్ర మహాసభలు వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిరుద్యోగ భృతి ఇవ్వక పోవడం ,ఎన్నికల హామీ లను అమలు చేయడంలో కుటమి ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఫిబ్రవరి 6 నుండి 9 వరకు శ్రీకాకుళంలో జరిగే మహాసభ ప్రారంభ సందర్భంగా ఫిబ్రవరి 6న 26 జిల్లాల నుండి వేలాది మంది యువకులతో యువజన ప్రదర్శన ,బహిరంగ సభ 7,8,9 తేదీల్లో జరిగే ప్రతినిధుల సభలో 600 మంది యువజన ప్రతినిధులు పాల్గొంటున్నారనీ తెలిపారు. 22 వ రాష్ట్ర మహాసభల్లో సమగ్ర యువజన విధానం,నూతన పరిశ్రమల ఏర్పాటు, స్థానిక యువతకు ఉపాధి,ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షణ , ప్రవేటి కరణ కు,వ్యతిరేకంగా , విశాఖ ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి నిధులు, కడప లో ఉక్కు పరిశ్రమ నిర్మాణం,వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక నిధులు, ప్రవీటి కరణ రిజర్వేషన్,నిధులు, రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజోన్ చెసి ఉద్యోగ అవకాశాలు 26 జిల్లాల నుండి నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని , రాజదాని,పోలవరం నిర్మణానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు సమీకరించాలని,మతోన్మాదం కు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ,కార్పొరేట్ వ్యక్తుల నల్ల ధనం పుణః పంపిణి చేయాలని,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీని వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రుపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు .మానెడ్డి వీరబాబు. మైఖేల్.మహేష్.బత్తుల జీవన్. సన్నీ. తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



ప్రజా భూమి ప్రతినిదిరాజమహేంద్రవరం : ది రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమండ్రి బార్ అసోసియేషన్ ఏర్పడిన నాటి నుంచి న్యాయవాదుల సమస్యల కోసం సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని కొనియాడారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, నూతనంగా నిర్మించబోయే బార్ అసోసియేషన్ భవనానికి కావలసిన సహాయ సహకారాలు అందించడంతో పాటు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తనకు జరిగిన ఈ సన్మానం జీవితాంతం గుర్తుంచుకుంటానని అన్నారు.

# సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాలు

**- అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రుణ పరిమితి ప్రతిపాదనలు**

**- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- డీఎల్టీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో వివిధ పంటల సాగు ఖర్చులకు అనుగుణంగా రైతులకు పంట రుణాల మంజూరుకు మార్గదర్శకాల ప్రకారం పటిష్ట ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో రైతులు కీలక భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్-ఎన్టీఆర్ జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ (డీఎల్టీసీ) సమావేశం బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, ప్రగతిశీల రైతులు, బ్యాంకర్లు తదితరులు హాజరుకాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ పంటలకు ఎకరా విస్తీర్ణానికి రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్)పై ప్రతిపాదనల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ పంటల సాగు వ్యయం, పంట దిగుబడి విలువ, రుణ పరిమితి వివరాలను పరిశీలించి.. తదుపరి 2025-26 ఆర్థిక సంవత్సరంలో సాగు ఖర్చు, దిగుబడి విలువ అంచనాల ఆధారంగా నిర్ణయించాల్సిన రుణ పరిమితిపై వ్యవసాయం, ఉద్యాన, మత్స్య తదితర శాఖల అధికారులు తమ అభిప్రాయాలను సమావేశం ముందుంచారు. అదేవిధంగా రైతులు వివిధ పంటల సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట కోతలు తదితరాలకు అయ్యే ఖర్చుల వివరాలను తెలియజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ ద్వారా 2025-26కు గాను వరికి రుణ పరిమితి రూ. 46 వేలు, మిరప (డ్రై)కు రూ. 1,10,000, మిరప (ఇరిగేటెడ్)కు రూ. 1,15,000, మామిడికి రూ. 42,500, ఆయిల్‌పామ్‌కు రూ. 75 వేలు, పట్టు పురుగుల పెంపకానికి రూ. 60,000 ఇలా వివిధ పంటలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు రుణపరిమితిని ప్రతిపాదించడం జరిగిందని వివరించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతేడాది కంటే అధిక రుణ పరిమితిని ప్రతిపాదించినట్లు తెలిపారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ (రుణ పరిమితి)కి అదనంగా 30 శాతం వరకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసేందుకు అవకాశముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాల రైతుల సంక్షేమానికి అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా కలక్టర్ లక్ష్మీశ సూచించారు.

సమావేశంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సీఈవో ఎ.శ్యామ్ మనోహర్, జీఎం ఎ.రంగబాబు, అసిస్టెంట్ ఎల్డీఎం ఎం.రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి బి.విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ప్రగతిశీల రైతులు కె.నరసింహారావు, పి.నాగేశ్వరరావు, ఎ.అజయ్ కుమార్, పీఎస్ఆర్ ప్రసాద్, ఎం.రాజశేఖర్, ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐవోబీ, యూకో తదితర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ ఆందోళన.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



దళిత విభజన ఎస్సీ వర్గీకరణపై మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది జాతీయ ఐక్యతకు పెనుముప్పుగా అభివర్ణించారు. స్థానిక హోటల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణనంటూ జరిగితే మన భారత దేశం రెండు ముక్కలవుతుందన్నారు. రా బోయే 20 సంవత్సరాల్లో ఉత్తర భారతదేశం, దక్షిణ భారత దేశంగా అవతరిం చడంఖాయమన్నారు. కారణం ఉత్తర భారతదేశంలో మాదిగలెక్కువగా వుంటారని,దక్షిణ భారతదేశంలో మాలలెక్కువగా ఉంటారని అన్నారు. దళిత విభజన వల్లే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ,ఆంధ్రా రాష్ట్రాలు ఏర్పాటైందన్నారు. మొన్న అక్కినేని నాగార్జున ఇల్లు కొట్టేస్తోంటే, నాకు అయో పాపం అనిపించిందన్నారు. మనసులో చాలా బాధపడ్డానని,ఈ గొడవంతా ఎందు కొచ్చింది?? చాలా మందికి తెల్వదన్నారు. దళితుల జోలికి పోబట్టే, రాష్ట్రంవిడిపోయిందన్నారు పిఠాపురం ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎస్సీ వర్గీకరణపై తన అభిప్రాయం తెలపాలని కాకినాడ నుంచి తానడుగుతున్నానని,వెంటనే జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగు దేశం పార్టీ పుట్టుకతోనే, దళితులపై అసూయ పడ్డదని, ఒక్కటిగా కలిసివున్న మాల, మాదిగలను ఎలాగైనా వేరు చేయాలని కుట్రలు పన్నారని ఆరోపించారు. పర్వతనేని ఉపేంద్ర మాట్లాడిన మాటలు స్వయంగా నేనే విన్నానన్నారు. సుప్రీం కోర్ట్ 7 గురు న్యాయమూర్తులు ఇచ్చింది ఆర్డర్ కాదు, అది డిజార్డర్ అని వ్యాఖ్యానించారు. 1994 లో కాన్సిరాం ఏపీకి వచ్చి, 1700 మండలాల్లోతిరిగారని, ఎస్సీ,ఓబీసీలను కలపాలని, ఉత్తరప్రదేశ్ ఫార్ములా ఏపీలో సక్సెస్ చేయాలని ఆశించారన్నారు. కాన్సిరాం రాకతో కొంత మందికి కడుపు మండిందని అప్పుడే వారి మనస్సులో మాల, మాదిగ విభజనకు బీజం పడ్డదన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు, దళిత విభజనకు పూనుకోవడం, విభజన వాదులను కొందరుప్రోత్సహించా రన్నారు. యుపీ, తమిళనాడు, కేరళలో లేని ఎస్సీ వర్గీకరణపై ఏపీలో ఏక సభ్య కమీషన్ వేయడం తప్పన్నారు. దీని తీవ్రంగా వ్యతిరేకి స్తున్నానన్నారు. అమృతరావు సత్యాగ్రహం, రైతులు త్యాగాలు, ఎన్నో పోరాటాలు, ఎందరో బలిదానాలు, కాంగ్రెస్ పార్టీ, ఇందిరాగాంధీ కృషి వల్ల విశాఖ ఉక్కు వచ్చిందన్నారు. దీనిపై కార్పొరేట్ల కన్ను పడ్డదని, 25 వేల ఎకరాలు ఉక్కు భూములను అమ్మి, సొమ్ము చేసుకోవాలని అనుకున్నారన్నారు. "ఆకలిగా ఉన్నవాడి చేతికి అరటి పండు ఇచ్చినట్టు వుంది" కేంద్ర ప్రకటించిన 11 వేల కోట్లు సాయమని ఎద్దేవాచేశారు. ఉక్కు ఫ్యాక్టరీని ఐసీయూలోకి నెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనని విమర్శించారు. ఐసీయూ నుంచి బయటపడ్డామని చంద్రబాబు నాయుడు మెడికల్ బాషలో చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. విశాఖ ఉక్కును సంపూర్ణ స్థితికి తెచ్చే, బాధ్యత దావోస్ లో పర్యటనలో వున్న చంద్రబాబుదేననిఅన్నారు. బ్యాంకుల నుంచి ఒకాయన 45 వేల కోట్లు అప్పులు తెచ్చుకున్నాడని, అప్పు తిరిగి చెల్లించపోతే, ఎన్ పి ఏ లిస్ట్ లో వెళ్లిందన్నారు. ఆ పెద్దమని నుంచి కేవలం 450 కోట్లు మాత్రమే వసూలు చేసి, 40 వేల కోట్ల రూపాయలు పైగా రుణ మాఫీ ఎలా చేస్తారు.?? ఏ పద్ధతి ప్రకారం రుణ మాఫీ చేశారని ప్రశ్నించారు. 40 వేల కోట్లు ఎగ్గొట్టినాయనకు మళ్ళీ, 10 వేల కోట్లు అప్పులు ఇచ్చేందుకు తయారవుతున్నారని విమర్శించారు. దేశ జనాభాలో 25 శాతం వున్న ఎస్సీ, ఎస్టీలకు బ్యాంకులు ఇస్తున్న అప్పుల్లో 1 శాతం కూడా ఇవ్వడం లేదన్నారు.

# కొబ్బరి అభివృద్ధి బోర్డు నిధులతో ముదురుకాయల కాయని రోగాల బారిన పడిన కొబ్బరి తోటల స్థానే పునరుద్ధరణ చేయాలి

**కొబ్బరి తోటల పునరుద్దరణ పై మనిటరింగ్ కమిటీ సమావేశం.**

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**




ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

కొబ్బరి తోటలు పునరుద్ధరణ కార్యక్ర మంలో భాగంగా కొబ్బరి అభివృద్ధి బోర్డు నిధులతో ముదురు, కాయలు కాయని,రోగాల బారిన పడిన కొబ్బరి తోటలు స్థానే పునరుద్ధరణ కొరకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఉద్యాన అధికారులను ఆదేశించారు. కొబ్బరి తోటల పునరుద్ధరణ పై నియమింపబడిన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ నందు బుధవా రం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమల్లో భాగంగా పునరు ద్ధణ పథకం జిల్లా స్థాయి కమిటి క్షేత్ర స్థాయి పరి శీలన పూర్తి చేసిందని తెలిపారు. జిల్లాలో ఉ ద్యాన శాఖ ద్వారా అమలు కాబడుతున్న కొబ్బరి తోటల పునరు ద్ధణ పథకాన్ని అర్హులైన రైతులను గుర్తించి పథక ప్రయోజనాలు లబ్ధిని చేకూర్చుతూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. రానున్న ఏడాది కొరకు కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా కొబ్బరి తోటలో పునరు ద్ధరణ సంబంధిత ప్రతిపాదనలు రూపొందిం చి కొబ్బరి అభివృద్ధి బోర్డు నుండి మరిన్ని నిధులు జిల్లాకు కేటా యించేలా తద్వారా ముదురు తోట్ల పునరు ద్ధరణ పూర్తి స్థాయిలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ బృందం అమలాపురం మండలం లో ఇందుపల్లి గ్రామం, అంబాజీపేట మండలంలో వాకల గరువు, గంగలకుర్రు, పుల్లేటికుర్రు గ్రామాలలో అయినవిల్లి మండలంలో మాగం, క్రాప గ్రామాలలో ముమ్మిడివరం మండ లంలోని లంక అఫ్ ఠాణే లంక గ్రామాలను యాదృ చ్ఛికంగా తనిఖీ నిర్వహిం చారన్నారు. జిల్లావ్యాప్తం గా 1000 హెక్టార్లలో కొబ్బరి తోటల పునరు ద్ధరణకు నిధులు మం జూరు కాగా స్థానిక%శీ%గా ఉన్న జనరల్ కేటగిరీ లో 860 హెక్టార్లలో తోటలు పునరుద్ధరణకు అర్హుల ను గుర్తించడం జరిగింద న్నారు ఒక్కొక్క హెక్టార్కు రెండు సంవత్సరాల పాటు మొక్కల పెంపకా నికి ఈ పునరుద్ధరణ పథకం ద్వారా రూ. 53,500 అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బి. వి. రమణ, జిల్లా వ్యవసాయ అధికారి, కాకి నాగేశ్వర రావు, జిల్లా పట్టు పరిశ్ర మ అధికారి బి. గీతారా ణి, సీనియర్ శాస్త్రవేత్త ప్లాంటేషన్ పాథాలజీ, ఉద్యాన పరిశోధన స్థానం డా వి గోవర్ధన్ రావు, హెచ్ ఎన్. ఫీల్డ్ డెవ లప్మెంట్ అధికారి కొబ్బరి అభివృద్ధి బోర్డు విజ యవాడ, శ్రీ శరత్ ఉద్యాన అధికారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ కోనసీమ నడుమ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుచేయాలి

**పెనుగుదురు గురజనాపల్లి చొల్లంగి సాల్ట్ భూముల్లో ఏకమొత్తంగా వున్న 1,200 ఎకరాలు వినియోగించాలి పౌరసంక్షేమసంఘం**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ కోనసీమ జిల్లాల నడుమ వున్న 1,200 ఎకరాల కేంద్ర ప్రభుత్వ సాల్ట్ భూముల్లో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పౌర సంక్షేమ సంఘం కోరింది. కోటిపల్లి యానాం రూటు లో పెనుగుదురు వద్ద సర్వే నంబర్ 201/1,2,3,4 లో 566 ఎకరాలు గురజనాపల్లి సర్వే నంబర్ 202లోచెందిన 560ఎకరాలు చొల్లంగి పరిధి 70 ఎకరాలు ఏక మొత్తంగా వున్న 1,200 ఎకరాల సాల్ట్ భూములు అందుబాటులో ఉన్నాయన్నారు. కత్తిపూడి ఒంగోలు జాతీయ రహదారి 216 కి చేర్చి వున్నందున సముద్ర భూమికి 300ఎకరాల వైపున సాల్ట్ భూములు వున్నందున రోడ్ మార్గాలు డబుల్ లైన్ నుండి 4లైన్లు 6లైన్ల రహదారి గా మారుతున్నందున అధునాతన ట్రాఫిక్ సౌకర్యాలు తక్కువ ఖర్చుతో కాకినాడ కోనసీమజిల్లాల నడుమ 60కి మీ పరిధి లో విమానాశ్రయం అందుబాటులో వుండే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇక్కడి సాల్ట్ భూముల్లో అనధికారి కంగా అక్కడక్కడ చేపల చెరువుల నిర్వహణ తప్ప ఇతర ఆటంకాలు లేవన్నారు. కరప మండలం కాకినాడ రూరల్ పరిధిలో వున్నందున ప్రభుత్వం విమానాశ్రయం ఏర్పాటుకు పరిశీలన నిర్వహించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు కోరారు. నక్కపల్లి వద్ద విమానాశ్రయం ఏర్పాటు వలన భూములు సేకరించాల్సి న ఖర్చు భారం వుంటుందన్నారు. దగ్గరగా విశాఖ జిల్లా విమానాశ్రయం వుండగా అదనంగా చేర్చిన తీరుగా వుంటుందన్నారు. కాకినాడ జిల్లా కోనసీమ జిల్లాలకు విమానాశ్రయం లోటు లేకుండా రైతులకు ఇబ్బంది కలిగించే వ్యవసాయ భూములు సేకరించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వంపై భారం లేకుండా సాల్ట్ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రజోపయోగం చేసే అవకాశం వుంటుందని కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వ నేతలకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు డిప్యూటీ ముఖ్య మంత్రి జిల్లా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వ కామర్స్ మంత్రి పీయూష్ గోయల్ విమానయాన శాఖ మంత్రి రామ్మో హన్ నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తే సులభతరంగా పనులు పూర్తవుతా యన్నారు.

## 60 లక్షల రూపాయల మెటల్ రోడ్డుకి శంకుస్థాపన

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం ఏజెన్సీ ప్రాంతమైన పాత పందువారి గూడెం నుండి తబిసివారిగూడెం వరకురోడ్డు వ్యవస్థ లేక అనేక ఇక్కట్లు పడుతూ గత రెండు దశాబ్దాల కాలం గా ఎన్ని గవర్నమెంట్ మారినా వారి రోడ్డు కావాలనే కల.. కల గానే ఉండి పోయింది . వారి ఇబ్బందులు చూసి పోలవరం చిర్రి బాలరాజు కలెక్టర్ గారితో మాట్లాడి వెంటనే 60లక్షల మెటల్ రోడ్డు కి అప్రూవల్ తీసుకొచ్చి ,నేడు మెటల్ రోడ్డు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారు. ఇవే కాకుండా దర్భగూడెం పంచాయతీ లో సుమారు 3కోట్ల రోడ్ల నిర్మాణానికి అప్రూవల్ తీసుకొచ్చిన చిర్రి.బాలరాజు చొరవకి - ప్రజల మీద వారికి ఉన్న రెస్పాన్సిబిలిటీ కి పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు, గ్రామస్తులు అందరూ హర్షంవ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ, జీలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము , సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ.21,31,807/-లు

ప్రజా భూమి భీమవరం



కాళ్ళకూరు స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి హుండీని బుధవారం గ్రామస్తులు, భక్తులు, మహిళా మండలి సభ్యులు దేవదాయ ధర్మాదాయ శాఖ ఆకివీడు సమూహ దేవాలయాల కార్యనిర్వహణ అధికారి అల్లూరి. సత్యనారాయణ రాజు సమక్షములో లెక్కించగా 97 రోజులుకు గాను రూ: 21,31,807/-లు ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణ అధికారి ఎం . అరుణ్ కుమార్. తెలిపారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాభూమి, వి.ఆర్.పురం



రేఖపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉమ్మడివరం రెడ్డిగుంపు లో ఆరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించదలసిన సిసి రోడ్డుకు సర్పంచ్ పూనెం సరోజిని కొబ్బరికాయ కొట్టి బుధవారం ప్రారంభించారు. కొండరెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కింద వచ్చినటువంటి గ్రాంట్ ద్వారా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ పాయం లక్ష్మణరావు. సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బీరక.సూర్యప్రకాశరావు, పోడియం శ్రీరామమూర్తి, శీరపు తాతబాబు, వేటగాని సూరిబాబు, నాల్లరపు ప్రకాశరావు, సారా పాండురాజు, వీర్ల నాగేశ్వరరావు, చిక్కాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం కవి కి జాతీయ అవార్డు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ప్రపంచంలోనే అతి పెద్ద సాహిత్య సంస్థగా పేరొంది సాహిత్య చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐ యస్ ఓ గుర్తింపు పొంది తెలుగు భాష - తెలుగు సంస్కృతి తెలుగు వైభవం- తెలుగు సాహిత్యం - తెలుగు కళలు పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలతో దూసుకువెళ్తున్న శ్రీశ్రీ కళావేదిక మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో మన్యం కవి నూనె రమేష్ కు సాహిత్య, సామాజిక రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి "జాతీయ యువ తేజం" ప్రతిభా పురస్కారాన్ని రచయిత నూనె రమేష్ విజయవాడ లో జరిగిన కార్యక్రమం లో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సి యి ఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, అంతర్జాతీయ సమన్వయ కర్త కొల్లి రామావతి, జాతీయ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, ఇతర జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. మూడు ప్రపంచ రికార్డ్ కవి సమ్మేళనాలలో పాల్గొని ప్రపంచ రికార్డ్స్ లో పేరు నమోదు చేసుకొని, పదుల సంఖ్యలో జాతీయ శతాదిక కవి సమ్మేళనాల పురస్కారాలు పొంది, ఐదు వందలకు పైగా సామాజిక ఈతివృత్తాలతో కవితలు వ్రాసి, రెండు తెలుగు రాష్ట్రాలే కాక ఇతర రాష్ట్రాలలో కూడా సాహితీ పురస్కారాలు పొంది అనతి కాలంలోనే జాతీయ అవార్డు గెలుచుకున్న కవి రమేష్ ను గ్రామస్తులు, మండల ప్రముఖులు, స్నేహితులు అభినందించారు. ఇంతటి ఘనత సాధించడం పట్ల నూనె రమేష్ తల్లిదండ్రులు నూనె అజరయ్య దంపతులు ఆనందం వ్యక్తం చేసారు.

## శ్రీ బాల రాముని మొదటి వార్షికోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



అయోధ్యలో శ్రీరామ జన్మభూమిలో బాల రాముని ఆలయం నిర్మించి, ప్రతిష్ట చేసిన రోజు కావున మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, మండలంలోని రామభక్తులు బుధవారం బైకు ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం 3.00 గంటలకు వడ్డీగూడెం గ్రామం నుండి విఆర్ పురం రాజుపేట వయా శ్రీ రామగిరి ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీకి హిందూ సంస్థ ప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు భజన బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసారు. వడ్డిగూడెం గ్రామంలో మొదలైన ఈ బైక్ ర్యాలీ శ్రీరామ్ గారి గ్రామానికి వెళ్లి, శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ర్యాలీని ముగించారు.

## శ్యామ్ సేవలు అభినందనీయం :ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రజాభూమి, కాకినాడ రూరల్



పోలీస్ ఉద్యోగ అభ్యర్థుల కోసం శ్రమిస్తూ వారికి ఉద్యోగాలు కోసం శిక్షణ ఇస్తున్న శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత శ్యామ్ సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు.బుధవారం పిసి మెయిన్స్ 2025 జనరల్ అవేర్నెస్ పుస్తకాన్ని ఆవిష్కరణ ఎస్పీ విక్రాంత్ చేశారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ భాస్కర్ రావు, డీఎస్పీ కోటేశ్వరరావు, శ్యామ్తుదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులు అంటే అధికారులకు చులకన?

### 60 లక్షల రూపాయలైనా 6 కోట్లయినా?

### శిలాఫలకాలు కర్రలకే పరిమితం?

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



పూర్వకాలం నుండి రాజకీయ నాయకుల అన్న, ప్రజా ప్రతినిధులు అన్న ఉద్యోగస్తులకు చులకన భావన ఉంది. ఏజెన్సీ ప్రాంతంలో అయితే మరి ఇంత చులకన భావన ఉంటుందని ఈనాటి శిలాఫలకం రుజువు చేస్తుంది . ఈ కోవలోకే బుధవారం జీలుగుమిల్లి మండలంలో పాత పండు వారి గూడెం నుండి తపిసి వారి గూడెం వరకు 60 లక్షల రూపా యలతో మెటల్ రోడ్డుకు శంకుస్థాపన జరిగింది. ఈ శంకుస్థాపన శిలాఫలకం పైన ప్రధానమంత్రి ఫోటో, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో, పోలవరం శాసనసభ్యులు బాలరాజు ఫోటో తో శిలాఫలకం చేయించారు. ప్రోటోకాలను పాటించారు, ఏమి లాభం కర్ర కట్టి వేలాడదీశారు. ఓ పక్కన బ్యానర్ తీస్తూ ఉంటే కర్ర పడిపోతుంది శిలా ఫలకం పడిపోతుంది. అక్కడున్న నలుగురు నాలుగు చేతులేసి శిలాఫలకాన్ని పట్టుకున్నారు. లేదంటే శిలాఫలకం కిందపడితే ఎలా ఉంటుందో మీ అందరికీ వేరుకె, దీనిని బట్టి ఏజెన్సీ ప్రాంతంలోని రాజకీయ నాయకుల దృష్టికి అర్థం పడుతుంది. ఆధునిక ప్రపంచంలో పయనిస్తున్న, అరచేతిలో ప్రపంచం చూస్తున్న, ఏజెన్సీ ప్రాంతపు వాసుల పరిస్థితి మరింత ఆగన్యకోచంగా ఉంది. శాసనసభ్యులు పరిస్తితి ఇలాగ ఉంటే, మండల స్థాయి రాజకీయ నాయకుల పరిస్థితి ఏజెన్సీ ప్రాంతంలో ఎలా ఉంటుందో ఈ దృశ్యం అద్దం పడుతుంది. రానున్న రోజులలోనైనా ఇటువంటి తప్పుదారి లేకుండా అన్ని సమకూర్చుకొని శిలాఫలకాలు ప్రారంభోత్సవాలు జరపాలని ఈ ప్రాంతపు వాసులు వాపోతున్నారు. లక్షలాది రూపాయలు రోడ్లు, కోట్లాది రూపాయలు రోడ్లైన ఈ వ్యవహారంతో నాణ్యత ప్రమాణాలు పైన పడుతుంది. లేదంటే ఎవరికి వారే గుసగుసలు పద పదలే తప్ప పనులు ఎలా ఉంటాయో జగమెరిగిన సత్యం.

## జెకెసి ట్రస్ట్ ద్వారా వరద బాధితులకు వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం




జామాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గత వరదలకు పడిపోయిన ఇళ్లకు 20 సిమెంట్ రేకులు, 20 ఇనుప గొట్టాలు, చనిపోయిన బాధిత కుటుంబాలకు 9000 రూపాయలు వితరణను, ట్రస్ట్ అధినేత జమాల్ ఖాన్ చేతుల మీదుగా బుధవారం బాధితులకు అందించారు. వి.ఆర్.పురం, చింతూరు మండలాల పరిధిలోని గత వరదకు గురి అయ్యి పడిపోయిన ఇళ్లకు, చనిపోయిన బాధిత కుటుంబాలకు సిమెంటు రేకులు, ఇనుప గొట్టాలు కోడేరు గ్రామానికి చెందిన ముచ్చిక సుబ్బలక్ష్మి భర్త చలపతి, ఉరుము శోభన్ బాబు చొప్పల్లికి చెందిన కుటుంబాలకు చెరో 10 సిమెంట్ రేకులు, 10 ఇనుప గొట్టాలు మొత్తం 20 సిమెంట్ రేకులు, 20 ఇనుప గొట్టాలను అందించారు. అలాగే పండా దుర్గారావు తండ్రి దేశయ్య (45) చిన్న మట్టపల్లి, సోడే యేసు తండ్రి శంకరయ్య (23) ప్రత్తిపాక, ఉయ్యక బుచ్చిరాజు తండ్రి శిరమయ్య (58) ప్రత్తిపాక ఇటీవల కాలంలో చనిపోయిన ముగ్గులు వారి కుటుంబ సభ్యులకు బుధవారం నాడు మూడు వేల చొప్పున ముగ్గురికి తొమ్మిది వేల రూపాయలు వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో జె.కె.సి.సంస్థ చైర్మన్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ పేదవాళ్లు ఏ ఇబ్బందుల్లో ఉన్న వారికి నా తరపు నుంచి ఎంతో కొంత సహాయ సహకారాలు ఆర్థిక సహాయాలు అందిస్తానని, అందరూ నా వాళ్ళే అంటూ ప్రతి కుటుంబానికి ఏదైనా సమస్య వస్తే ఆదుకుంటానని పక్షపాతం లేకుండా అందరినీ ఒకలాగే చూస్తానని తెలియజేశారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జమాల్ ఖాన్ లాంటి వారు మా పరిధిలో ఉండటం మేం చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని, మాకు భాగ్యలక్ష్మి సహకారంతో ఇలాంటి సహాయం అందుకున్నందుకు కృతజ్ఞతతో ఉంటామని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు, సర్పరాజ్, బింగి విష్ణుమూర్తి, మల్లికార్జున్ రావు, మోదుగు వెంకన్నబాబు, సాల్మన్ రాజు, ముత్యాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట

### ఇష్టానుసారంగా అటవీ రెవిన్యూ భూములను తవ్వేస్తున్న కాంట్రాక్టర్లు

### ఐదు ట్రాక్టర్లు జెసిబి ని చీజ్ చేసిన అధికారులు

ప్రజాభూమి, వేలేరుపాడు





రహదారుల నిర్మాణం పేరుతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా అటవీ ,రెవెన్యూ భూములను తవ్వేస్తూ, పర్యావరణానికి విఘాతం కల్పిస్తున్న విషయాన్ని కనుగొన్న అధికారులు, మంగళవారం ఐదు టాక్టర్లు ,ఒక జెసిబిని చీజ్ చేశారు. ఇందుకు సంబంధించి అధికార వర్గాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వేలేరుపాడు మండలం కటుకూరు సమీపంలో రిజర్వ్ ఫారెస్ట్ రెవిన్యూ కి సంబంధించిన గుట్టల్లో రహదారుల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగామట్టి తవ్వకాలు చేపట్టటం దానికి ఏ విధమైన అధికారిక అనుమతులు లేకపోయినా అధికార పార్టీకి చెందిన మంత్రుల పేర్లు వాడుకోవటం నిత్య కృత్యంగా మారింది. ఈ విషయంపై ఏ చర్య తీసుకుంటే ఏమవుతుందో నాన్న సందిగ్నంలో అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరి స్తుండటంతో ఈ మట్టి దందా రోజు రోజుకి మితిమీరి పోతుంది. మంగళవారం అటుగా వెళ్లిన ఫారెస్ట్ అధికారిని విషయాన్ని స్వయంగా చూసి అక్రమంగా తరలిస్తున్న వాహనాలను జెసిబిని స్వాధీనం చేసుకొని స్థానిక రెవిన్యూ అధికారులకు అప్పగించటం జరిగింది. ఈ విషయంపై అధికారులు పంచనామా నిర్వహించి, తవ్వకాలు జరిగిన స్థలాలు అటవీశాఖ వా? రెవిన్యూకు సంబంధించినవా అనే విషయాలను నిగ్గు తేల్చే పనిలో నిమగ్నమయ్యారు. తదుపరి తధానుగుణమైన చర్యలు తీసుకోనున్నట్లు అధికార వర్గాల సమాచారం.



## ఏ ఎన్ ఏ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫోరం,వరల్డ్ ప్రోయెట్రీ అకాడమీ

### సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాతీయ ప్రతిభకు యువ కవులకు రచయితలకు సత్కారం.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ :

తెలుగు సాహితీ లోకంలో వివిధ సాహిత్య ప్రక్రియలో ప్రతిభను కనబరిచిన వారికి శ్రీ శ్రీ కళావేదిక వారు మరియు వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ, టి ఏ ఎన్ ఏ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా జాతీయ ప్రతిభా పురస్కారాలను అందించారు. విజయవాడ నగరంలో శ్రీ కౌత పూర్ణానంద విలాస్ కళావేదికలో జరిగిన జాతీయస్థాయి కార్యక్రమంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన సాహిత్యంలో ప్రతిభ కనబరిచిన యువ కవులకు, రచయితలకు ఈ అవార్డులు అందజేశారు. విశిష్టమైన ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లాకు చెందిన రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ అలై డా. తురగా సూర్యారావు కి కవిత-సాహితీ ప్రతిభకు గాను ఆయనకి తెలుగు కీర్తి పురస్కారం అందజేసి దుశ్యాలువా వేసి, గర్లాండ్ వేసి, షీల్డ్ తో సత్కరించినారు. దానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ శ్రీ కళావేదిక సీఈఓ అయిన డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శ్రీ శ్రీ కళావేదిక మరింత ముందుకు వెళ్లాలని తురగా సూర్యారావు కోరినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, శ్రీ శ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ



ప్రతాప్, జాతీయ కన్వీనర్ రామావతి, ఈశ్వరి భూషణ్, టీ పి సారధి, డాక్టర్ కే ఎన్ రావు దంపతులు (శంఖారావం) పాల్గొన్న ఈ సభలో కాకినాడ నుండి వేదుల శ్రీరామశర్మ (శిరీష) కూడా పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల సాహితీవేత్తలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు నిలిపివేయటం పై సిపిఎం ధర్నా

ప్రజాభూమి, వి.ఆర్.పురం






మండలంలోని పెదమట్లపల్లి గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత పది రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకుండా నిలిపి వేయడాన్ని నిరసిస్తూ మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమంని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనకుండా ఉండడంవల్ల ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చిన రైతులు 10 రోజులుగా ఎదురుచూపులు చూస్తున్నారని అన్నారు. మండలంలో గోదావరి వరదల వలన వెనక వేసిన వ్యవసాయం వలన వచ్చినటువంటి వరి ధాన్యం వెంకన్నగూడెం, రామవరం, చొప్పల్లి, మొద్దులగూడెం , గుర్రంపేట, నూతిగూడెం, సున్నం వారి గూడెం, తదితర గ్రామాల్లో ఇప్పటికీ ఉందని, ధాన్యం కొనుగోలు నిలిపి వేయడం వల్ల రైతులందరూ ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ప్రభుత్వాధికారులు స్పందించి తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో రైతులందరిని సమీకరించి ధాన్యం తీసుకొని వెళ్లి ఐటీడీఏ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పిందని, అధికారులు కొనుగోలు చేయకుండా నిలుపుదల చేస్తున్నారని అన్నారు. ధాన్యం కేంద్రంలో తీసుకొచ్చినటువంటి వరి ధాన్యం ఎండకు ఎండుతూ రోజురోజుకు ధాన్యం రంగు మారే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కారం లక్ష్మి, పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామ్ మూర్తి , శీరపు తాతబాబు, గుండెపుడి లక్ష్మణరావు, కారం సుందరయ్య, కారం సత్తిబాబు, వేటగాని సూరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు నూతన భవనాలకు నిధులు

## బార్ అసోసియేషన్ కు యనమల హామీ

ప్రజా భూమి తుని



తుని కోర్టు కు కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరుచేస్తామని బార్ అసోసియేషన్ కు తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు హామీ ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు సలుగు కృష్ణ శేఖర్ నేతృత్వంలో బార్ అసోసియేషన్ సభ్యులు ఇవాళ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమలను మర్యాదపూర్వకంగా కలిశారు.కోర్టుకు కొత్త భవన నిర్మాణ అవసరాన్ని యనమల దృష్టికి తీసుకెళ్ళిన న్యాయవాదులు ఇందుకోసం నిధులు మంజూరు చేయాలని అలాగే కోర్టు భవనాల మార్పు తదితర అంశాలను యనమల దృష్టికి తెచ్చారు దీనిపై యనమల రామకృష్ణుడు సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు యనమల సతీష్,సాకా సత్తిబాబు,బోనం చినబాబు,మేడిది గణేష్,సిహెచ్ వీ రమణ,వై బద్రీనారాయణమూర్తి,ఏఎన్ మూర్తి,యనమల సత్యనారాయణ బర్ల రవికుమార్,యాదాల లోవకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## 31 నుంచి కాకినాడలో ఏపీ తైక్వాండో పోటీలు పోస్టర్ ఆవిష్కరించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఈనెల 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకూ కాకినాడలోని జేఎన్టీయూకే ఇండోర్ స్టేడియంలో 1 వ ఎన్టీఆర్ మెమోరియల్ ఏపీ స్టేట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్-2025 పోటీలు నిర్వహించనున్నట్లు చిత్తూరు జిల్లా యూత్ తైక్వాండో అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా తైక్వాండో అసోసియేషన్ సభ్యులు తిరుపతిలోని డీఎస్డీఓ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. అనంతరం యూత్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యుల విజ్ఞప్తి మేరకు శాప్ ఛైర్మన్ రవినాయుడు చేతులు మీదుగా 1వ ఎన్టీఆర్ మెమోరియల్ తైక్వాండో ఛాంపియన్షిప్ పోస్టరును ఆవిష్కరించారు.

## వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి







ప్రజా భూమి గండేపల్లి.

ఆధునిక సాంకేతిక శాస్త్ర విజ్ఞానానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి అవగాహన పెంచుకోవాలని ఆదిత్య విశ్వవిద్యాలయ సహాయ ఉపసంచాలకులు డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం కాకినాడ జిల్లా, సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థలలో హైదరాబాద్ కు చెందిన ఆర్టెక్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల నందు ఎంబెడెడ్ సిస్టం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను అనుభవంలోకి మలుచుకున్నప్పుడే దీనికి సార్ధకత చేకూరుతుందన్నారు. ఆర్టెక్ ప్రోగ్రాం మేనేజర్ చరణదత్ మారం, జెడ్ ఎఫ్ కంపెనీకి చెందిన డాక్టర్ ఎస్. ఎల్.వి.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సాంకేతికంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా యాంత్రిక అభివృద్ధి, మార్పులు తదితర అంశాలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణను ఇచ్చారు. నాలుగో సంవత్సరం బిటెక్ చదువుతున్న విద్యార్థులకు ప్రాజెక్టు నిమిత్తం ఆర్టెక్ సంస్థ సుమారు 107 మందికి నైపుణ్యాభివృద్ధి కోసం ఆదిత్య ఆర్టెక్ %శ్రీ% కోఆర్డినేటర్ ఎల్.ఎస్.ఎస్.సాయికిరణ్ వివిధ రకాల కాంపోనెంట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎం.బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సర్ అకాడమిక్స్ రమా శ్రీ, రిజిస్ట్రార్ సురేష్, ఆర్టెక్ కోఆర్డినేటర్లు టి.రవీంద్ర, దుర్గాప్రసాద్, భూపారెడ్డి, మరియు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి మండలంలో పలువురిని పరామర్శించిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట





కిర్లంపూడి మండలం జగపతినగరం, కిర్లంపూడి గ్రామాలలో పలువురిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట చదరం చంటిబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ళ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను సామాన్యులకు ప్రజలకు తెలియజేసే అవగాహన పరచాలి.

### - బిజెపి రూరల్ అధ్యక్షుడు నీలి సురేష్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కేంద్ర ప్రభుత్వం దేశంలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను సామాన్యులకు ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత బిజెపి నాయకత్వము పైన కార్యకర్తల భుజస్కంధాలపై ఉందని బిజెపి పార్టీ ఏలేశ్వరం మండల రూరల్ అధ్యక్షుడు నీలి సురేష్ అన్నారు. ఏలేశ్వరం రూరల్ మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో లింగపర్తి గ్రామానికి చెందిన కరెడ్ల ఏసుబాబు ని ఏలేశ్వరం రూరల్ మండల ప్రధాన కార్యదర్శిగా ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షుడు నీలి సురేష్ బుధవారం నియమించారు . ఈ సందర్భంగా ఏసుబాబు కి మండల ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల పూర్వ అధ్యక్షులు కూరాకుల రాజా యువ మోర్చా అధ్యక్షుడు గరికి.నాగు పలివెల. మల్లేశ్వరరావు గెద్దం. భీమయ్య గూడు.సత్తిబాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# వేడుకలు సాంప్రదాయకంగా ఉండాలి.. మిగులు నిధులతో గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించండి

## టీడీపీ నేత యనమలరామకృష్ణుడు

ప్రజాభూమి తుని

సంక్రాంతి సంబరాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన తుని మండలం ఎస్ అన్నవరం గ్రామపెద్దలు మిగులు బడ్జెట్ తో గ్రామంలో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సూచించారు.పాత సంచుల వర్తక సంఘం ఇటీవల ఎన్నికయింది.త్వరలో ప్రమాణ స్వీకారం చేయనునున్న నేపథ్యంలో వర్తక సంఘం ప్రతినిధులు స్థానిక తెలుగు దేశం నేతలతో కలిసి ఇవాళ యనమలను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈసందర్భంగా గ్రామాభ్యుదయ కార్యక్రమాలను వర్తక సంఘం సభ్యులు, టీడీపీ నాయకులు యనమల కు వివరించారు.జాతర్లు, సంబరాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఉత్సవ కమిటీలు స్వార్ధ ప్రయోజనాలను పక్కన పెట్టి నిక్కర్సుగా వ్యవహరించడం అభినందనీయమన్నారు.సంక్రాంతివేడుకలకు వచ్చిన మిగులు నిధులను గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించు కోవాలన్నారు. పాతసంచుల వర్తక సంఘం నూతన రధసారధులను అభినందించిన యనమల అంతా ఐక్యమత్యంగా మెలిగి వ్యాపార పురోభివృద్ధి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాత సంచుల వర్తక సంఘం నూతన



కమిటీ అధ్యక్షుడు గణపర్తి కృష్ణ, సెక్రటరీ బొడ్డా శివ, కోశాధికారి ఈర్ల ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ మిర్యాల రామకృష్ణ,సంఘం పెద్దలు నరిసే శివాజీ,చోడిశెట్టి బాబూరావు,తాకాశి అప్పారావు,చోడిశెట్టి చిన్న రమణ,అప్పన చిట్టిబాబు, అత్తిలి మురళీ కృష్ణ,వేముల శివ,కోలా భీమేశ్వర్రావు,కీర్తి నాగేశ్వరరావు,చోడిశెట్టి సత్యనారాయణ , కూటమి నాయకులు పోలి శెట్టి రామలింగేశ్వరరావు,అప్పన రమేష్ బోనం చినబాబు, వంగలపూడి నాగేంద్ర కంకిపాటి రమణ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తున్నాం

### నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన నగరపాలక సంస్థ కమిషనర్ భావన

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ బుధవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వస్తోన్న ఫిర్యాదులపై కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన చేపడుతున్నారు. దీనిలో భాగంగా నగరంలోని మూడో సర్కిల్, ఆరో వార్డులోని ఖాళీస్థలాన్ని పరిశీలించారు. చెత్తతో అధ్వానంగా ఉన్న ఆ ఖాళీస్థలాన్ని శుభ్రం చేసే పనులను పరిశీలించారు. ప్రైవేటు ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాల్లో చెత్త, మురుగునీరు నిలిచిపోకుండా చూడాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే తొమ్మిదో డివిజన్ కన్నయ్యకాపునగర్‌లో డ్రెయిన్ ధ్వంసమై మురుగునీరు రోడ్డుపైకి



వస్తోందంటూ వచ్చిన ఫిర్యాదుపైనా కమిషనర్ భావన ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. డ్రెయినేజీని పరిశీలించారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని సర్కిల్ స్పెషలాఫీసర్ టీపీఆర్వో శైలజకు సూచించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగి వేమన జయంతి

ప్రజా భూమి గండేపల్లి.

యోగివేమన జయంతి ని పురస్కరించుకుని వేమన పద్యాల లోని జ్ఞానం ఆవశ్యకత ప్రచారంయోగి వేమన సాక్షాత్తు దేవుడే అందుకే ఇక పై వేమన భగవాన్ అని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమండ్రీ కమిటీ అధ్యక్షుడు శేఖర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రైత సిద్ధాంత ఆది కర్త, ఇందూ జ్ఞాన ప్రదాత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు రచించిన నిగూఢ తత్వార్థ బోధిని అనే గ్రంథం లో 110 వేమన పద్యాలు కు ఆధ్యాత్మిక వివరం వ్రాశారు., వేమన దైవాంశ సంభూతుడు అని వేమన భగవాన్ అని గ్రంథం లో వ్రాశారు కనుక నేటి తరం నకు వేమన పద్యాల మరియు జ్ఞాన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ సభ్యుల




ఆధ్వర్యంలో ఈరోజు గండేపల్లి మండలం లోని గోపాల పురం, ఎన్ టి రాజాపురం, గండేపల్లి గ్రామాలలో గురువు గారు వ్రాసిన వేమన పద్య వివరణ కలిగిన "నిగూఢ తత్వార్థ బోధిని " గ్రంథం" త్రైత సిద్ధాంత భగవద్గీత" గ్రంథముల ప్రచారం జరిగింది అని తెలిపారు.వేమన పద్యం వేయి విధములు అర్థాలు అమరి ఉండవచ్చు కానీ శోధించి చూస్తే అంతా ఆత్మ జ్ఞానమే ఉంటుంది అని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ద్వారా తెలిసింది.సృష్టి లో అందరికీ వర్తించే లా వేమన తన పద్యాల లో దైవ జ్ఞానం ను ఉంచడమే కాక లిఅప్పటి పరిస్థితికి తగినట్లు రెడ్డి కులం లో పుట్టిన వారందరికీ యోగి వేమన తన పద్యాలను ప్రాచుర్యం చేసే బాధ్యతను రెడ్ల కు అప్పగించడం జరిగింది కానీ దురదృష్ట వశాత్తూ సాక్షాత్తు దైవాంశ ఐన వేమన గానీ ఆయన యొక్క పద్యాలు గానీ ప్రజల్లో అంతగా వ్యాప్తి చెందలేక పోయెను,వేమన దేవుడు అని తెలుసుకోలేక పోయారు .ఇక పై వేమన యొక్క జ్ఞానం అందరిలో గొప్పగా తీసుకు వెళ్లాలని సదుద్దేశం తో , పరమ భక్తి భావం తో ఈ ప్రచార కార్యక్రమం ఈరోజు చేయడం జరిగిందిఈ కార్యక్రమం లో సత్యవతి , దేవి, శాంతి , శోభారాణి, సత్యనారాయణ, భరత్ , అన్నవరం, ఆది బాబు , సోమ నాయుడు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక కాలుష్యం పై చర్యలు తీసుకోవాలి

### - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మల్లాడి వినతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ తీర ప్రాంతంలో పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జనసేన నాయకుడు మల్లాడి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి లేఖ రాశారు. పర్యావరణ ప్రేమికులుగా, పరిరక్షకులుగా మీరు తీసుకుంటున్న చర్యలకు సమాజం నుండి భారీ స్పందన వస్తుందన్నారు.కాకినాడ తీర ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు తమ వ్యర్థాలను సముద్రంలోకి వదులుతుండటంతో మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, వ్యర్థాలను శుభ్రం చేసి, కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం నిర్ణీత ప్రదేశంలో వదిలివేస్తే తద్వారా మత్స్య



సంపదకు ఇబ్బంది కలగదన్నారు.ఓఎన్ జీసీ, రిలయన్స్ కంపెనీల చమురు, గ్యాస్ నిక్షేపాల వెలికితీత వల్ల సముద్ర, నదీ జలాలు కలుషితమవుతున్నాయని లేఖ ద్వారా వివరించారు. తీరప్రాంతం, గోదావరి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారని, ఈ కలుషిత వ్యర్థాల కారణంగా మృత్యువాత పడుతున్న అరుదైన ఆలివ్ రిడ్లీ తాబేళ్లను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రజలు కోరుతున్నట్టు తెలిపారు. ఈ విషయంపై క్షుణ్ణంగా విచారణ జరిపి, తక్షణ చర్య తీసుకోవాలని పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు.

# పొలం పిలుస్తోందిలో ఎన్ పి ఎస్ ఎస్ ఆప్ కోసం రైతులకు అవగాహన సదస్సులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం సిరిపురం,పేరవరం లింగంపర్తి గ్రామాల నందు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంబుధవారం నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి మాట్లాడుతూ ఎన్ పి ఎస్ ఎస్ ఆప్ నందు ప్రతీ ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేసుకుని తమ పొలంలో ఉన్న పురుగు మరియు తెగుళ్ల వివరాలను ఫోటో తీసి అప్లోడ్ చేయడం ద్వారా నివారణ మార్గాలు తక్షణమే తెలుసుకోవచ్చును అని తెలిపారు. క్షేత్ర సందర్శన చేసి ఎన్ పి ఎస్ ఎస్ ఆప్ వినియోగం గూర్చి డెమో రూపంలో వివరించారు. జీవన ఎరువులు అజోస్పైరిల్లం, రైజోబియం, పాస్ఫో బాక్టీరియాల వినియోగం ద్వారా చాలా వరకు ఎరువుల వాడకం తగ్గడంతో పాటు నాణ్యమైన పంటను పండించి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని




తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవనశాఖ అధికారి డి శ్రీవల్లి, సిరిపురం గ్రామ నీటి సంఘం అధ్యక్షులు చిలకమర్తి ఆదినారాయణ పేరవరం గ్రామ సర్పంచ్ భేరి సూర్యవరలక్ష్మి గ్రామ ప్రజా ప్రతినిధులు కర్రి.సుబ్బారావు, కర్రి.సూర్యప్రకాష్, అవసరాల.కరణం, బర్ల.అర్జునరావు, నీటిసంఘము వైస్ ప్రెసిడెంట్ ఏలూరి రాంబాబు, దేగల



సత్యనారాయణ, చెరుకు.శ్రీనివాస్, వేమగిరి. సత్యానందం, నల్లాల బుజ్జి, లింగంపర్తి గ్రామ జ్యోతుల వీరస్వామి, పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరరావు, గ్రామ వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు, గ్రామ పశు సంవర్ధక శాఖ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ఫిబ్రవరి 15 నుండి 28 వరకు ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ అకీ టోర్నమెంటు

## ప్రతిష్టాత్మక నిర్వహించేందుకు ఏర్పాటు చేయండి. అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సాగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ.

కాకినాడ జిల్లా స్పోర్ట్స్ ఆథారిటీ స్టేడియంలో ఫిబ్రవరి 15 నుండి 28వ తేదీ వరకూ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆధికారులను ఆదేశించారు. బుధవారం మద్యాహ్నం కలక్టరేట్, కోర్టు హాలులో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణకు సన్నాహక ఏర్పాట్లపై జిల్లా కలక్టర్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2024-25 ను కాకినాడ డిఎస్ఏ స్టేడియంలో నిర్వహించనున్నారని, ఈ క్రీడలలో వివిధ రాష్ట్రాల నుండి సుమారు వెయ్యి క్రీడాకారులతో 40 టీములు పాల్గొంటాయని తెలిపారు. ఈ జాతీయ స్థాయి క్రీడలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు స్టేడియంను సిద్ధం చేయాలని, క్రీడాకారులకు అవసరమైన వసతి, భోజన, రవాణా ఏర్పాట్లను ఎటువంటి లోపాలు లేకుండా కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన హాకి టర్ఫ్ చుట్టూ గ్యాలరీలు, క్రీడాకారులకు డ్రెస్ చేంజింగ్ రూంలు, లైటింగ్ , క్రీడాకారులు, ఎంపైర్లు, క్రీడల నిర్వహణ అధికారులు బస కొరకు గదులు తదితర సదుపాయాలను రాష్ట్ర బేవరేజస్ కార్పోరేషన్ ద్వారా రూ.8.00 కోట్లు నిధులు స్పాన్సార్ చేసేందుకు ప్రతిపాదిస్తూ డిపిఆర్ సిద్ధం చేయాలని ఎస్ఈ ,ఆర్.%డ%బి, జిల్లా క్రీడా




అభివృద్ధి అధికారిలను కోరారు. టోర్మమెంట్ నిర్వహణకు సంబంధించి ప్రధాన కమిటీ, వివిధ అంశాల సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తదుపరి ఫిబ్రవరి 2 నుండి 5వ తేదీ వరకు వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా ప్రాంగణములో టెన్నిస్ అసోసియేషన్ నిర్వహించ నున్న జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించి, పని చేయని లైట్స్ రిపైర్ చేయించమని మున్సిపల్ కార్పోరేషన్ అధికారులను ఆదేశించారు. అలాగే ఫిబ్రవరి 7 నుండి 10వ తేదీ వరకూ వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో రాష్ట్ర స్థాయి వ్యాయమ ఉపాద్యాయుల క్రీడలు నిర్వహణ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జె.వెంకట్రావు, డిఎస్డిఓ బి.శ్రీనివాసకుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ జె.కాంతు, డిఈఓ పి.రమేష్, ఆర్టిఓ జి.శివ రెడ్డి, జిల్లా హాకీ అసోషియేషన్ డైరక్టర్ వి.రవిరాజ్, రాష్ట్ర పిఈటిల సంఘం అధ్యక్షులు ఎల్.జార్జి, రాష్ట్ర టెన్నిస్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీరామ్ కుమార్, స్పాన్సరింగ్ సంస్థలు అపోలో, మెడికవర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# రహదారి ప్రమాదాల నివారణకు విశ్లేషణ సరైన మార్గం

## జాతీయ రహదారులు పై లైటింగ్ వ్యవస్థ పటిష్ఠం కావాల్సి ఉంది
## - కలక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం




ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో, అక్కడ తీసుకున్న పరిష్కార మార్గాలు పై అనాలసిస్ చెయ్యాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవం -2025 సందర్భంగా జిల్లా రహదారుల భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో గోల్డెన్ అవర్ లో తీసుకున్న చర్యలను సమీక్షించడం జరిగిన వాటిపై అధ్యయనం చెయ్యాలని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి అధ్యాయనాన్ని ఆర్ట్స్ కళాశాల అధ్వర్యంలో కేసుల వారీగా విశ్లేషణ చెయ్యాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, ట్రాఫిక్ వారీగా, డి ఎమ్ హెచ్ వో ల ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం ముఖ్యం అన్నారు. రద్దీ సమయాల్లో ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ మళ్లింపు పై దృష్టికేంద్రీకరించాలని పేర్కొన్నారు. పోలీసు, జిల్లా యంత్రాంగం సూచించిన 27 బ్లాక్ స్పాట్స్ ప్రాంతాలలో, 16 ప్రమాద కరమైన రహదారులు,11 జంక్షన్ ప్రాంతాల్లో లైట్నింగ్, క్యాట్ ఐస్, ట్రంబుల్స్ ట్రిప్స్, రబ్బర్ ట్రిప్స్ ను జాతీయ రహదారులు అధ్వర్యంలో ఏర్పాటు చెయ్యాలని పేర్కొన్నారు. హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి పరిహారం అందజేయాల్సి ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా ఐ ఆర్ ఎ డి (ఐరాడ్ - ఇంటిగ్రేటెడ్ రోడ్డు ప్రమాద డేటా) డేటా ఎంట్రీ నమోదు చేయడంలో సమన్వయ శాఖల అధికారులు ఖచ్చితంగా విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులు పై లైటింగ్ వ్యవస్థ పటిష్ఠం కావాల్సి ఉంది ఆమేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రతిపాదనలు సిఫార్సు చెయ్యాలని సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశాల్లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అదనపు ఎస్పీ ఏ వి సుబ్బ రాజు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, ఎన్ హెచ్ అధికారి సల్మాన్ శారీ, డిఎస్పీ వెంకటేశ్వర రావు, పోలీస్, మెడికల్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెల్ల ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ




ప్రజాభూమి, రామచంద్రపురం.

వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రామచంద్రపురం డివిజన్ సబ్ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. ప్రశాంతి ఆకస్మికంగా సందర్శించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం వెల్ల గ్రామంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్ సీ డీ సి) పరిశీలించారు. ఆశ వర్కర్లు ఏఎన్ఎం లతో ఇంటింటి సర్వే కార్యక్రమం 20 నుండి ఫిబ్రవరి 2వరకు జరుగుతుందని, ఈ సర్వేలో కుష్టి వ్యాధి చిహ్నాములు, లక్షణములు ఉన్న వారిని గుర్తించి వెంటనే చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యమును నివారించవచ్చునని తెలిపారు. రామచంద్రపురం డివిజన్లో గల 17 పీహెచ్సీ, యూ పి హెచ్ సి లలో ప్రస్తుతం 20 మందికి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. చర్మంపై రాగి రంగు మచ్చలు, నరముల నొప్పి, కాళ్లు చేతులలో కండరాల బలహీనత, చేతులు పాదాలు తిమ్మరిగా ఉండుట, కళ్ళు పూర్తిగా మూసుకొని లేకపోవుట వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీప్రసన్న , డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, సూపర్వైజర్లు కే శ్రీనివాస్ డి రాజేశ్వరి ,ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు

# మృతుల కుటుంబీకులకు సూర్యప్రకాశ్ పరామర్శ




ప్రజాభూమి, కాజులూరు.

తీర్థయాత్రలకు వెళ్లి అరుణాచలంలో గుండెపోటుతో మృతి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, గొల్లపాలెం పిఎసిఎస్ మాజీ చైర్మెన్ డాక్టర్ సత్తి శ్రీరామారెడ్డి కుటుంబీకులను, గొల్లపాలెంలో అనారోగ్యంతో మృతి చెందిన స్థానిక నాయకుడు కోకా వెంకటేశ్వరావు (బుజ్జి) కుటుంబీలను బుధవారం రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ తదితర నాయకులు పరామర్శించారు. ముందుగా శ్రీరామారెడ్డి కుటుంబీకులను పరామర్శించి అరుణాచలంలో జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనారోగ్యంతో మృతిచెందిన కోకా వెంకటేశ్వరావు (బుజ్జి) కుటుంబీకులను పరామర్శించి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రదాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ అబివృద్ధికి వారు చేసిన సేవలను సూర్యప్రకాశ్ కొనియాడారు. జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, ఎంపీటీసీ జొన్నకూటి పద్మజావెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, మాదిరెడ్డి చిన్ని, ప్రుధ్వీరాజ్, పితాని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో గస్తీ పెంపు

## పోలీస్‌సమీక్షా సమావేశంలో ఎస్పి నరసింహకిషోర్

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం




రాత్రి వేళల్లో గస్తీని మరింత పెంచాలని పోలీసు అధికారులను ఎస్పి డి.నరసింహకిషోర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బహిరంగ మద్యపానం, డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై ముమ్మరంగా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా రిఫ్ రాఫ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలన్నారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. డయల్ 112కు వచ్చే కాల్స్‌కు తక్షణమే స్పందించాలన్నారు. నాటు సారా, గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి దాడులు చేయాలని ఆదేశించారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఆయా ప్రాంతాలలోని ప్రజల నుంచి సమాచారం తీసుకుని దాడులు నిర్వహించాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ భద్రత, రోడ్డు భద్రత, మహిళా భద్రత, ఇంటి భద్రతపై ప్రతి రోజూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పిలు అల్లూరి వెంకటసుబ్బరాజు, ఎల్.అర్జున్, ఎల్.చెంచిరెడ్డి, ఎస్బి డిఎస్పి బి.రామకృష్ణ, ఎస్బి సిఐ ఎ.శ్రీనివాసరావు, డిఎస్‌సిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# కిషోర్ బాల బాలికల సంరక్షణ ప్రభుత్వ ధ్యేయం...!అవగాహన సదస్సులో చైర్పర్సన్ శ్రీదేవి.

ప్రజాభూమి, రామచంద్రపురం.




కిషోరీ బాల బాలికల అభివృద్ధి,రక్షణ ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ ఛైర్పర్సన్ గాదంశెట్టి. శ్రీదేవి అన్నారు. ఈమేరకు బుధవారం రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనం నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఐసిడి యస్ ప్రాజెక్ట్ రామ చంద్రపురం సంయుక్త ఆధ్వర్యంలో సిడిపివో వి వి వరా హలక్ష్మి అధ్యక్షతన, రామచంద్రపురం మండల, వార్డు స్థాయి అధికారులకు కిషోరి వికాసం ప్రోగ్రామ్ పై ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ జి. శ్రీదేవి విచ్చేసారు . ఈసందర్భంగా ఆమె మాట్లడుతూ ప్రభుత్వం బాలల పరిరక్షణ కొరకు ఎంతగానో కృషి చేయడం జరుగుతుం దని కిశోరీ వికాసం ద్వారా వార్డు స్థాయిలో బాలలతో గ్రూపులు ఏర్పాటు చేసి వారికి బాలల చట్టాలు పరిరక్షణ అంశాలు, వ్యక్తి గత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు .
ఈసమావేశంలో మున్సిపల్ కమీషనర్ వి ఐ పి ఐ నాయుడు మాట్లాడుతూ నేటిసమాజంలో బాలలపట్ల వివ క్షత తీవ్ర రూపందాల్చిందని బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు ఎక్కువఅవుతున్నాయని బాలలను కాపాడవల సిన బాధ్యత అందరిపైనా పేర్కొన్నారు.దీనిలో భాగంగా కిశోరి బాలికా వికాసం కార్యక్రయంపై పంచాయితీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది,మహిళా కార్య దర్శులు, విద్యాశాఖ,ఎఎన్ఎంలు కు నిర్వహించిన అవగా హనా కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు, యుక్త వయస్సులో ఋతుక్రమ పరిశుభ్రత,పోషకాహారం, ఆరోగ్యం, జీవనోపాదిపై గ్రామస్థాయిలో గల యుక్త వయసు బాల బాలికలకు అవగాహన కల్పించడం జరుగు తుంది అని తెలియజేశారు. దీనిలో భాగంగా గ్రామ స్థాయిలో 11నుంచి18 సంవత్సరాల వయసు గల బాల బాలికలను రెండు రకాలుగా గ్రూప్లు గా చేసి వారికి పైన తెలిపిన అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు . అనంతరం జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ బి .శ్రీనివాసరావు మాట్లాడుతూ కిశోరీ వికాసం పై, బాల్య వివాహాలు, పోక్సో చట్టంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా బాల్యవివాహా నిర్మూలనా చట్టంపై అవగాహన కల్పించి ప్రభుత్వం జారీచేసిన జీవో ఎంఎస్ 31 , 39 ప్రకారం మండలం లో బాల్యవివాహాలు నిరోధించడానికి మండల స్థాయి అధికారులతో బాల్యవివాహ నిరోధక కమిటీని మరియు బాలల హక్కుల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు.
ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డా. డి.సుధీర్ ,డా. రెడ్డి , మండల విద్యాసాకాధికారి వి నాగేశ్వరి , ఐసిడిఎస్ సూపర్ వైజర్లు కె నాగమణి , యమ్ పార్వతి ,ఐ కళ్యాణి, జి సూర్య వతి,సచివాలయం వెల్ఫేర్ కార్య దర్శులు,ఏ యన్ యమ్స్,మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ కార్య కర్తలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన

## ఆర్ట్స్ కళాశాల లో పేరెడ్ రిహార్సల్స్ పర్యవేక్షణా

### వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ గా స్టాల్స్ ఏర్పాటు, శకటాల ప్రదర్శన - జెసి చిన్న రాముడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే క్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణాన్ని ఏర్పాట్లు చెయ్యడం జరుగుతోందను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు.బుధవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు కలక్టర్ వారి ఆదేశాల మేరకు ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌ను అధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. జిల్లా కలెక్టరు ముఖ్య అతిథిగా జాతీయ జెండా ఎగురవేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వేడుకలకు వచ్చే అతిథులు సభావేదిక, తదితర ఏర్పాట్లను పరిశీలించామన్నారు. స్టేజ్ ఏర్పాటు బారికేడింగ్, వేడుకలు తిలకించేందుకు వచ్చే విధ్యార్థులకు గ్యాలరీల ఏర్పాటుపై చేశామన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్నాహ్నం 12 గంటల వరకు వేడుకలు నిర్వహించే క్రమంలో, ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ అభివద్ధి కార్యక్రమాల సమాహారంగా శాఖలు శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా, స్టేజి నిర్మాణం పై అధికారులకి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సాంస్కృతిక కార్యాక్రమాల కోసం వివిధ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన విద్యార్థులు జాతీయ స్ఫూర్తిని నింపే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, ఇతర జిల్లా అధికారులు నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సమావేశానికి గైర్హాజరైన వివిధ శాఖల సిబ్బంది మందికి ఎంపీడీఓ షోకాజ్ నోటీసులు...!

## మెమో కక్ష సాధింపేనని ఎంపీడిఓ తీరుపై అసహనం.

## సమన్వయ లోపమా శాపమా?

ప్రజాభూమి,కాజులూరు.




మండల పరిషత్ కార్యాలయంలో తాను ఏర్పాటు చేసిన సమావేశానికి గైర్హాజరైన మండలంలోని 23 గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న వ్యవసాయ సహాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ సర్వేయర్లు, రెవిన్యూ అధికారులు 56 మందికి కాజులూరు ఎంపీడీవోఎంపీడిఓ జె.రాంబాబు షోకాజ్ నోటీసులు జారి చెయ్యటం మండలంలో వివాదాస్పదంగా మారింది. గ్రామ సచివాలయ పరిదిలోపనిచేస్తున్న సిబ్బంది అందరికి తామే బిల్లులు పెట్టి జీతాలు చెల్లిస్తున్నామని తాను సమావేశం ఏర్పాటు చెస్తే హాజరు కాకపోవటం విదులలో అలసత్యం వహించటమేనని ఎంపీడిఓ జె రాంబాబు చెభుతుండగా తాము తమ శాఖల అధికారుల ఆదేశాల మేరకూ విదులలోనే పనిచేస్తున్నామని అటువంటి తమకు నోటీసులు జారిచెసే అధికారం ఎంపీడిఓకు లేదని వివిద శాఖలకు చెందిన సిబ్బంది ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇది శాఖల మధ్య సమన్వయం లోపమా లేక శాపమా? అన్ని దోరణిలో ఉందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోనికి వెళ్లితే మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల తొమ్మిదవ తేది మద్యాహ్నం ఎంపీడిఓ జే రాంబాబు బయో మెట్రిక్ అటెండెన్స్ తదితర అంశాలపై మండలంలోని 23 గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న వివిద శాఖల సిబ్బందికి ఓరియెంటేషన్, రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అయితే ఈ సమావేశానికి పంచాయతి కార్యాదర్శులు మినహ ఇతర శాఖల సిబ్బంది పూర్తి స్థాయిలో హాజరు కాలేదు. జిఎస్ఈబ్ల్యుఎస్ డైరెక్టర్ ఆదేశాల మేరకూ తాను సమావేశం ఏర్పాటుచేసానని ఈ సమావేశాలను సిబ్బంది నిర్లక్ష్యం చెయ్యటం విదులకు గైహాజరుకావటమేనని దీనిపై 24 గంటలలో సమాదానం ఇవ్వకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడిఓ జే. రాంబాబు షోకాజ్ నోటీసులు జారీ చేసారు. దీనిపై వివిద శాఖల సిబ్బంది మాట్లాడుతూ ఎంపీడిఓ జే .రాంబాబు తమపై కక్షదోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు ఈశ్వర్రావు, సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడుతూ రెవిన్యూ సిబ్బంది తమ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకూ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు పనుల్లో బిజీగా ఉన్నామని సమావేశం సమయంలో కోలంకలో విదులు నిర్వహిస్తున్నామన్నారు. తాము విదులలో ఉన్నప్పటికీ తమపై చర్యలు తీసుకుంటామంటూ ఎంపీడీఓ కక్షదోరణితో వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు ఇదిలావుండగా ఈవిషయంలో తమకు రక్షణ కల్పించాల్సిందిగా ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

### జిల్లా జాయింట్ కలెక్టర్ని కలిసిన సిబ్బంది.

ఇదిలా ఉండగా ఇక్కడ జరిగిన విషయం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా దృష్టికి వెళ్లింది.దీంతో ఆయన బుధవారం ఈవిషయంలో మెమో అందుకున్న వారిలో పలువురు కలిసి విషయం తెలిపారు.కాజులూరు మండల సర్వేర్ ఎం. వి వి సత్యనారాయణ జిల్లా వీఆర్వో అధ్యక్షులు సిహెచ్ చిన్న జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సూరిబాబు కాకినాడ డివిజన్ విఆర్వో ప్రెసిడెంట్ కోరుమిల్లి శ్రీను కాజులూరు మండల విఆర్ఓలు సంఘం అధ్యక్షులు ఎం.ఈశ్వరరావు. వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, ఆర్ .రాయుడు కె వి వి సత్యనారాయణ డి. సుబ్రమణ్యం. విలేజి సర్వేయర్లు. హరీష్.ఆజాద్. త్రిమూర్తులు. రాజు కే సత్య సుధా పి . మౌనిక తదితరులు ఉన్నారు.

# విద్యాభ్యాసంతో పాటు క్రీడల్లోనూ క్రీడా స్ఫూర్తి పోటీ తత్వంతో ప్రతిభను కనబరచాలి

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



విద్యాభ్యాసంతో పాటుగా క్రీడలలోను క్రీడా స్ఫూర్తి, పోటీతత్వంతో క్రీడా ప్రతిభను చాటుతూ కోనసీమ జిల్లా పేరు ప్రఖ్యాతులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు కోన సీమ క్రీడోత్సవాలు ఆటలతో ఆరోగ్యం పేరిట జిల్లా స్థాయి విద్యార్థుల క్రీడా పోటీలు- 2025 బెలూన్లను ఎగర వేసి రన్నింగ్ క్రీడతో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాదని జీవితాల్లో ఉన్నత స్థానాలు చేరడానికి దోహదపడతా యన్నారు. యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి జిల్లాస్థాయిలో యువ క్రీడాకారులు క్రీడా పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లేలా క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు ప్రోత్స హించాలన్నారు.ఆటల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని, క్రీడాస్ఫూర్తిని అలవరుచుకొని రాణించడం వల్ల భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు మార్గం సుగమం అవుతుంద న్నారు.ప్రశాంత వాతావరణంలో పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ రెండు రోజులు ఈయొక్క ఈవెంట్లలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ విజేతలుగా నిలవాలని శుభాకాంక్షలు తెలిపారు. తొలుతగా జ్యోతి ప్రజ్వలన గావించి జాతీయ పథకాన్ని ఆవిష్కరించి విద్యార్థినీ విద్యార్థుల విన్యాసాలను ఆయన తిలకించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి ని శాంతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక చొరవతో కోనసీమ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 22 మండలాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న చక్కటి వేదికను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. క్రీడలు మానసిక ఒత్తిళ్లను తగ్గించి శారీరక దారుఢ్యానికి దోహద పడతాయని, స్ఫూర్తి దాయకంగా క్రీడలలో పాల్గొనాలంటూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు ఆసక్తి కలిగిన క్రీడల్లో నైపుణ్యం సాధించాలని, క్రీడలతో ఆరోగ్యమే కాకుండా మానసిక ఆనందం సొంతం అవుతుందన్నారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. శాసన మండలి సభ్యుడు కే సూర్య నారా యణరావు మాట్లాడుతూ క్రీడలను గెలుపు, ఓటములకే పరిమితం చేయొద్దని, శారీరక, మానసిక ఉల్లాసం, ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశంగా ఆటలను గుర్తిం చాలన్నారు. చిన్నతనం నుండి క్రీడల పట్ల ఆసక్తిని పెం పొందించుకొని తల్లిదండ్రులు సహకారంతో జాతీయ స్థాయిలో గుర్తింపును పొందాలన్నారు. కోనసీమ ప్రాంతం నుండి రంకిరెడ్డి సాయిరాజ్ సాత్విక్ వంటి జాతీయ స్థాయి క్రీడాకారులుగా గుర్తింపు పొందడం మనకు గర్వకారణమన్నారు. అదే తరహాలో క్రీడా స్ఫూర్తిని పొంది క్రీడలలోరాణించాలని ఆయన ఆకాంక్షించారు స్థానికంగా చమురు సహజవాయువు నిక్షేపాలను వెలుగుతీస్తున్న సంస్థల సహకారంతో మరింత ఘనంగా ఈ క్రీడ ఉత్సవాలను నిర్వహించాల న్నారు ప్రపంచ స్థాయిలో చారిత్రక అమలాపురం నుండి క్రీడాకారులు పాల్గొనేలా తీర్చిదిద్దాలని క్రీడ నిర్వా హకులను కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆలోచనలకు అనుగుణంగా ఈ రెండు రోజుల పాటు క్రీడా పోటీలను నిర్వహించుకోవడం సంతోష దాయకమన్నారు.చదువుల్లోరాణించాలంటే ఎంత శ్రద్ధ అవసరమో, అంత కంటే ఎక్కువ శ్రద్ధ క్రమ శిక్షణ, క్రీడల్లో రాణించడానికి అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే మాధవి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి మరియు ముఖ్య శిక్షకులు సురేష్ కుమార్ డీఎస్ఓ జీవీఎస్ సుబ్ర హ్మణ్యం, ఉప విద్యాశాఖ అధికారులు పి సూర్యప్రకాష్ వివిధ ఈవెంట్లు ఇన్చార్జిలు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తులకు అన్నదానం




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కదిరి రోడ్డులో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆరవ ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఎస్ ఎం షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆరు సంవత్సరాల క్రితం ఎస్ఎం షరీఫ్ అనే ముస్లిం వ్యక్తి ఒక స్థలంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి పై భక్తితో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేపడుతున్నారు బుధవారం ఆరవ వార్షి కోత్సవ సందర్భంగా ఆలయ అర్చకులు అభయ ఆంజనేయ స్వామి వారికి తెల్లవారుజాము నుంచే ధ్వజారోహణం, అభిషేకం, హోమం, హనుమాన్ చాలీసా తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వైకాపా మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన మదీనా దస్తగిరి కి ఘన సన్మానం

ప్రజాభూమి, పులివెందుల



మదీనా దస్తగిరి నివాసంలో వైసిపి రాష్ట్ర నూర్ బాషా సంఘ అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమి తులైన మదీనా దస్తగిరి కి పూల మాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు.మదీనా దస్తగిరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో భాధ్యతలు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి,శెట్టిపల్లె రఘురామి రెడ్డి,జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ గత కాలంలో పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం చేసిన కృషి కంటే ఇప్పుడు ఎక్కువ ఉత్సాహంతో పార్టీ బలోపేతం కోసం పార్టీ విజయం కోసమే సర్వశక్తులా పని చేస్తానని పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రజలకు కార్యకర్త లకు అందుబాటులో ఉండి కార్యకర్తలతో మమేక మై మా నాయకులతో కలిసి వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ అలాగే జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసేంతవరకు నా శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా,జమ్మల మడుగు నూర్ భాషా సంఘం వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ దస్తగిరి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర రెడ్డి,వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో లో జాతీయ స్థాయికి ఎంపిక

### క్రీడాకారులను అభినందించిన సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




తెలంగాణ హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం నందు జనవరి 27, 28, మరియు 29 తేదీలలో జరుగు జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు పోరుమామిళ్ల నుండి నలుగురు క్రీడాకారులు ఎంపికైనారు. బాలురు విభాగంలో ఎస్ అబ్దుల్ అజిద్, వి. చరణ్ బాలికల విభాగంలో యం. లోక్షిత, బి. సాయి ప్రీతి ఎంపికైనారు. ఎంపికైన క్రీడాకారులకు పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి అభినందించి మహిళలపై సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడాలి అని జాతీయస్థాయిలో కూడా పథకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకొని రావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కోచస్ ఉస్మాన్, సుభాష్, గోవర్ధన్, ఆంజనేయులు సీనియర్ క్రీడాకారులు రోషన్, కాశి, బాబా పాల్గొన్నారు అని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.

## జాతీయ నాయకులను అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బీజేపీ

### అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

### మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

జాతీయ నాయకులను అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి నాయకులు అమిత్ షా ను భర్త రఫ్ చేయాలని మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన బుధవారం విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగం పై దాడులు, జాతీయ నాయకులకు అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రాజ్యాంగం స్ఫూర్తిని ప్రతి పౌరునికి తెలియాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీలు కొనసాగుతున్నాయి అన్నారు. అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనల కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని, అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటం తొలగించేంతవరకుఆగదు అన్నారు. అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించడం అంటే దేశ ద్రోహితో సమానం అన్నారు. నిండు సభలో అంబేద్కర్ ను హేలన చేస్తూ మాట్లాడిన షా దేశద్రోహి అన్నారు.

## కాలువ స్థితిగతులు పరిశీలన

### చివరి ఆయకట్టు వరకు సాగునీరు

### మైలవరం కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ జయరామిరెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



మైలవరం కాలువ పరిధిలోని వెలవలి గోపవరం బ్రాంచి కాలువల స్థితిగతులను కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బూతురు వెంకట జయరామి రెడ్డి ప్రొద్దుటూరు సబ్ డివిజన్ డి ఈ మద్దిలేటి ఏ ఈ లలిత పరిశీలించారు ఈ కాలువ పరిధిలో ఉన్న కల్వర్టులు రోడ్లు స్లూయిస్ లను పరిశీలించారు రెండు చోట్ల కల్వర్టుల మరమ్మతులకు ప్రతిపాదనలను పంపిస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి కాలువలు అభివృద్ధి పరుస్తామని మైలవరం కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తెలిపారు వెలవలి బ్రాంచ్ కెనాల్ చివరి ఆయకట్టు నుండి అర్కటవేముల–ప్రొద్దుటూరు ఆర్ అండ్ బిరోడ్డు వరకు మైలవరం కాలువ రోడ్డును అభివృద్ధి పరచాలని చైర్మన్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మైలవరం కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బూతురు వెంకట కృష్ణారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీగా జనసేన

### - గాజు గ్లాసు గుర్తు ను రిజర్వ్ చేసిన ఎన్నికల సంఘం

### - హర్షం వ్యక్తం చేసిన జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె




తమ జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చడం పై ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తమ జనసేన పార్టీ కి గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం తమ పార్టీ అధినేత, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కు లేఖ పంపించిందని రవిశంకర్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించిందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిందన్నారు. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుందని కమీషన్ గుర్తించిందని దీంతో తమ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొందన్నారు. ఈ క్రమంలో జనసేన రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకొందని ఇక నుంచి కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు గ్రామ స్థాయి నుంచి జనసేన పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.

## ప్రజలు స్వచ్ఛ ప్రొద్దుటూరు కు సహకరించాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




ప్రజలు స్వచ్ఛ ప్రొద్దుటూరు కు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. బుధవారం కమిషనర్ పట్టణ పర్యటనలో భాగంగా నాలుగో డివిజన్ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారికి వారి పరిధిలోని ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి ఇంటింటి చెత్త సేకరణ పూర్తిగా సేకరించి రోడ్లమీద మరియు కాలువల యందు వెయ్యకుండా మున్సిపల్ సిబ్బందికి ఇచ్చి సహకరించవలసిందిగా స్థానిక ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా సంబంధించిన వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీస్ వారికి ఆదేశాలు జారీ చేయడం అయినది.

అలాగే కేసన్న సత్రం వీధి మరియు శాస్త్రి నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పనులను మరియు ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించారు. స్థానిక కొత్రపాడు రోడ్డులోని ప్యారడైస్ లాడ్జి వారు మురుగునీటిని మరియు చెత్తను రోడ్డు యందు వదులుతున్నారని అక్కడి ప్రజలు కమిషనర్ గారికి సమస్య తెలుపగా అక్కడ పరిశీలించి సంబంధించిన లాడ్జి యజమానికి బయట వదలకుండా సమస్యను రెండు రోజులలో పరిష్కారం చేయ వలసిందిగా సంబంధించిన యజమాని వారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే ప్రభాకర్ దాసు, శానిటరీ ఇన్స్పెక్టర్లు వి సుబ్బరాయుడు, ఎస్ నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి నక్షత్రం సందర్భంగా విశేష పూజలు

### - టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:




దేవదేవుడు శ్రీ మహావిష్ణువు అవతారాలలో ఒకటైన నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురష్కరించుకొని బుధవారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయంలోని సుదర్శన నరసింహ స్వామి వారికి, సినీ హబ్ సమీపంలోని శ్రీ మహాలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి, మండలంలోని నరసింహాపురం గ్రామంలో వెలసిన శ్రీమహాలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవారి మూలవిరాట్టులకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాగా స్వాతి నక్షత్రాన్ని పురష్కరించుకొని బుధవారం నరసింహాపురం గ్రామంలో పాల్గొన్న భక్తులకు టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులకు తాను అన్నదానం నిర్వహించడం తనకు స్వామివారి అనుగ్రహమన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి లో ఘనంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ పుట్టిన రోజు కావడంతో ఆయన అభిమానులు, స్నేహితులు కలిసి కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, అభిమానులు, డాక్టర్ డి.వి మౌనిష్, ఇమామ్, మహబూబ్ భాషా, వెంకట రమణ, శ్రీరాములు, శేషు, వెంకటేష్, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ ప్లస్ లను కొనసాగించాలి

### -స్కూల్ అసిస్టెంట్లకు న్యాయం చేయాలి

### -ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో కొనసాగుతున్న హైస్కూల్ ప్లస్ లను కొనసాగించి, అందులో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు న్యాయం చేయాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం కలసపాడులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో 292 ఉన్నత పాఠశాలల యందు ప్లస్ టూ తరగతులను నిర్వహిస్తున్నారన్నారు.అందులో సుమారు 1850 మంది స్కూల్ అసిస్టెంట్లు ఒక అదనపు ఇంక్రిమెంట్ తో పిజిటిలుగా పనిచేస్తున్నారన్నారు.ఇపుడు ప్లస్ టూ లను రద్దు చేస్తే గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు డ్రాపవుట్లుగా మారి ఉన్నతవిద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు.అదే విధంగా ఈ ప్లస్ టూ పాఠశాలల యందలి పిజిటిల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కెజిబివిలు,గురుకులాలు,మోడల్ స్కూళ్లు అన్నింటిలో ప్లస్ టూ కొనసాగుతున్నపుడు ఉన్నతపాఠశాలల యందు కొనసాగిస్తే తప్పేంటన్నారు.ప్లస్ టూ పాఠశాలలకు మౌళికసదుపాయాలు కల్పించడంతో పాటు రెగ్యులర్ టీచర్లను నియమించాల్సింది పోయి మూసివేస్తామనే ఆలోచనను విరమించుకోవాలన్నారు.అదే విధంగా ప్రాథమికోన్నత పాఠశాలలను కూడా ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేస్తే ఫరవాలేదు కానీ,విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో ప్రాథమికపాఠశాలగా డీగ్రేడ్ చేస్తామనడం,ఒకవేళ కొనసాగించినా ఎస్జీటీలతో బోధన సాగిస్తామనే ఆలోచన సబబు కాదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,మండలశాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు సి.వెంకటరెడ్డి,బి.ఎన్వీ.ప్రసాద్,జిల్లా కౌన్సిలర్ ఎం.బాలరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక రామేశ్వరం లోని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం మరియు శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం గడిచిన 18 నెలలకు రెండు దేవాలయాలు హుండీలను లెక్కించగా మొత్తం 6,51,240/– రూపాయలు రాబడి వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎండో మెంట్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ రాజారెడ్డి, సభ్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం



ప్రజాభూమి, చక్రాయపేట

గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం లో జరుగు నిత్యాన్నదాన పథకమునకు అన్నమయ్య జిల్లా, కలకడ మండలం, దేవలపల్లి గ్రామ వాస్తవ్యులు పొల్తి అంజన కుమార్, మేనకా దేవి దంపతులు రూ. 51,116 రూపాయలు విరాళము ఇచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తెలిపారు. వారికి ప్రత్యేక దర్శనము చేయించి, కండువా కప్పి, తీర్థప్రసాదములు అందజేసినట్లు కేసరిస్వామి తెలిపారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథకు అంత్యక్రియలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక అయ్యప్ప స్వామి టెంపుల్ ఎదురుగా రోడ్డు పక్కన కె.రఫీ(47) అనే వ్యక్తి మరణించగా ఆ మృతదేహాన్ని ఎవరు పట్టించుకోక పోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు లేకపోవడంతో అక్కడి స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ ట్రెజరర్ భార్గవ్ సాయి, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, సెక్రటరీ నరేంద్ర, వైస్ ప్రెసిడెంట్ బాలు, కృప అగ్ని శరూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్ఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

కామనూరు లోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం ప్రొద్దుటూరు టిఎన్ఎస్ఎఫ్ కమిటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండరు ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థులకు ప్రభుత్వనికి మధ్య వారధిగా పనిచేస్తుందని ఏదైనా విద్యార్థుల సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేతన్, రాజేష్, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు, గోవింద్, రాజు పాల్గొన్నారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# హిందూపురం అభివృద్ధికి అహుడా సహకరించాలి

## -ఎమ్మెల్యేతో అహుడా చైర్మన్ భేటీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం అభివృద్ధికి హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) అన్ని విధాలా సహకరించాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కోరారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి.సి. వరుణ్ నందమూరి బాలకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వరుణ్ బాలకృష్ణతో చర్చించారు. ఆయనతో పాటు హిందూపురం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, హిందూపురము నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా హిందూపురము నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ సమస్యల గురించి ఎమ్మెల్యే బాలకృష్ణ, టి.సి.వరుణ్ చర్చించారు. హిందూపురం అభివృద్ధిలో అహుడా క్రియాశీలక భూమిక పోషిస్తుందని వరుణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, రాపా ధనంజయ, జిల్లా కార్యదర్శి రమణ చంద్రశేఖర్, చిన్న ప్రవీణ్, చక్రవర్తి, లోకేష్ ములి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 24న డి.ఫార్మసీలో స్పాట్ అడ్మిషన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా ఇన్ ఫార్మసీ రెండు సంవత్సరాల కోర్సులో ప్రవేశానికి ఈ నెల 24న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించ నున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.హరీష్ బాబు తెలిపారు. ఇంటర్మీడియట్ లో బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. డిప్లమా ఇన్ ఫార్మసీ మొదటి సంవత్సరంకు 55 సీట్లకు గాను 50 సీట్లు కౌన్సెలింగ్ ద్వారా విద్యార్థినులు చేరారని, మిగిలిన 5 సీట్లు ఓసి (ఓపెన్ కేటగిరీ) కి చెంది ఈడబ్ల్యూఎస్ ( ఎకనామికలి వీకర్ సెక్షన్ ) సర్టిఫికెట్ కలిగిన విద్యార్థినులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన ఓసి ( ఈ డబ్ల్యూ ఎస్ ) విద్యార్థినులు ఫీజు రూ.6300/-, పదవ తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల జాబితాలు, ఒరిజినల్ టీసీ, 6వ తరగతి నుండి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్స్,2024-25 వ సంవత్సరానికి చెందిన ఎకనామికలి వీకర్ సెక్షన్ ( ఈ డబ్ల్యూ ఎస్ ) సర్టిఫికెట్ , రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, అభ్యర్థి, తల్లిదండ్రుల ఆధార్ కార్డు జెరాక్స్ అన్ని మూడు సెట్స్ జిరాక్స్ తో ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాల ఫార్మసీ విభాగంలో హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హతగా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పూర్తి వివరాల కోసం కళాశాల కార్యాలయంలో సంప్రదించవచ్చున్నారు.

# బహుళ ఉపయోగకారిగా యు-విన్ పోర్టల్

## -జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.శ్రీనివాసరెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కు అనుసంధానం చేయుటకు రూపొందించిన యు-విన్ యాప్ టీకాల కార్యక్రమం నిర్వహించుటకు బహుళ ఉపయోగకరిగా ఉంటుందని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిలమత్తూరు, కోడూరు, చౌళూరు, లక్ష్మీ పురం ఆరోగ్యకేంద్రాల ఆరోగ్య కార్యకర్తలకు లక్ష్మీపురం ఆరోగ్యకేంద్రంలో యు- విన్ పోర్టల్ పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి గర్భవతి మొదలు నవజాత శిశువు బిడ్డ, కౌమార స్థితి వరకు టీకాలు పొందుటకు యు -విన్ యాప్ ఉపయోగ పడుతుందని చెప్పారు. ఇందులో గర్భవతుల, నవజాత శిశువుల వివరాలు నమోదు చేయడం ద్వారా వయసును బట్టి టీకాల స్థితిని,, టీకాలు పొందని వారిని కూడా గుర్తించవచ్చని తెలిపారు. అదే విధంగా రోగ నిరోధకత మెరుగుపరచుటకు ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించే ఉత్తమ డిజిటల్ సాధనంగా తెలిపారు. టీకాల కోసం మొబైల్ ఫోన్ల ద్వారా సంక్షిప్త సమాచారం సేవలు, సమర్థవం తమైన పర్యవేక్షణలు ఉంటాయని తెలిపారు. అనంతపురం నుండి వచ్చిన యు విన్ కో ఆర్డినేటర్ భాస్కర్ వివరాలు నమోదు చేయడం, యాప్ ను నిర్వహించడం తదితర వివరాలను తెలియజేస్తూ ఆరోగ్య కార్యకర్తల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సర్వశ్రీ రామకృష్ణ, నిఖేష్, మంజుశ్రీ, చంద్రశేఖర్, సి వో ముస్తఫా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


# మోడల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో మోడల్ డిగ్రీ కళాశాల తో పాటు ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు విన్నవించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా హిందూపురం పట్టణంలో ప్రభుత్వ బాలికల ఎస్సీ, బీసీ కళాశాల వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉండడం వల్ల విద్యార్థినులకు సరైన సౌకర్యాలు కల్పించలేక పోతున్నారని, దీంతో విద్యార్థినిలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆయా వసతి గృహాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు నరసింహమూర్తి, మంజునాథ్ పాల్గొన్నారు.దరం అందజేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేను సన్మానించి ఈ మేరకు చెక్కును అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం విరాళ అందించడం పట్ల ఎమ్మెల్యే విద్యాసంస్థల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ అధికారి రఘు, సంజీవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన చిలమత్తూరు బ్రాహ్మణ వీధిలో సిమెంట్ రహదారి నిర్మాణానికి బుధవారం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు, ఎంపీటీసీ నాగరాజు స్వామి భూమి పూజ చేసి పనులను పరిశీలించారు. రూ. 25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మండల కేంద్రమైన చిలమత్తూరులో పలు సిసి రహదారులు, బీటీ రహదారులకు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా బ్రాహ్మణ వీధిలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతోనే హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

## - ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ
## -రూ.11 కోట్లతో మూడు సబ్ స్టేషన్ లకు ఎమ్మెల్యే భూమి పూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం రూ. 11 కోట్లతో నిర్మించి తలపెట్టిన మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ఏపీఐఐసీ గ్రోత్ సెంటర్ గోళ్లాపురం, కిరికెర, మోతుకపల్లి ప్రాంతాల్లో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ లను నిర్మించడం జరుగుతుందన్నారు. త్వరితగతిన ఆయా విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. గోళ్లాపురం సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే ఏపీ ఐఐసీ గ్రోత్ సెంటర్‌లో ఉన్న చిన్న ,మధ్య తరహా పరిశ్రమల తోపాటు ఆ గ్రామ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు సైతం నాణ్యమైన విద్యుత్ అందుతుం దన్నారు. అలాగేకిరికిర సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల హనుమే పల్లి, బేవనహళ్లి, బసవనపల్లి, నక్కలపల్లి, సంజీవరాయని పల్లి కిరికెర, అప్పలకుంట మిట్టమీద పల్లి తదితర ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వడానికి వీలవుతుందని తెలిపారు.దీనికి తోడు మోతుకపల్లి సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల పరిగి రోడ్ లోని వాణిజ్య సముదాయాలకు, గృహ అవసరాలకు, హస్నాబాద్,మోతుకుపల్లి, వెంకటేశ్వర నగర్, సేవా మందిర్ తదితర ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందనున్నట్టు చెప్పారు. నాణ్యతలో ఏమాత్రం రాజీ లేకుండా త్వరితగతిన విద్యుత్ సబ్ స్టేషన్లనిర్మాణాలను పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారంలో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధికి ఎల్.ఆర్.జి. విరాళం రూ.లక్ష

## -ఎమ్మెల్యే బాలకృష్ణ కు అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ఎల్.ఆర్.జి విద్యాసంస్థలు రూ.లక్ష అందజేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు సంబంధిత మొత్తాన్ని విద్యా సంస్థల డైరెక్టర్ నికిల్ గోవింద్ రామమూర్తి, కార్యదర్శి బాలసుందరం అందజేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేను సన్మానించి ఈ మేరకు చెక్కును అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం విరాళ అందించడం పట్ల ఎమ్మెల్యే విద్యాసంస్థల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ అధికారి రఘు, సంజీవరెడ్డి, ప్రధానో పాధ్యాయులు ప్రసాద్ లు పాల్గొన్నారు.

# కళ్ళలో కారం పొడి చెల్లి సెల్ ఫోన్ లాక్కెళ్ళిన దుండగుడు!

## - వరుస సంఘటనలతో 'కోట' నివాసుల బెంబేలు

ప్రజాభూమి, హిందూపురం

కళ్ళల్లో కారం పొడి చల్లి ఓ వృద్ధుడి చేతి లోని సెల్ ఫోన్ ను ఓ దుండగుడు లాక్కెళ్ళిన సంఘటన బుధవారం హిందూపురంలో చోటుచేసుకుంది. కోట ఏరియా పరిధిలోని పాత టూ టౌన్ పోలీస్ స్టేషన్ వెనకాలే సాయంత్రం 5 గంటల సమయంలో బాలాజీ ఆచారి తన ఇంటి ముందు బండపై కూర్చున్నాడు. ఓ దుండగుడు అటుగా వచ్చి ఉన్న ఫళంగా కళ్ళల్లోకి కారంపొడి చెల్లి సెల్ ఫోను ను లాక్కొని వెళ్ళాడు. వెంటనే బాలాజీ ఆచారి గట్టిగా కేకలు వేయగా కుమారుడు తో పాటు కొంతమంది యువకులు దుండగుడు కోసం వెతికిన తప్పించుకుని వెళ్ళాడు. ఈ సంఘటన కోట ప్రాంతంలోని నివాసులకు తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. ఇదే తరహాలో ఇటీవలే అదే ప్రాంతం లో మహిళ బంగారు గొలుసును లాక్కెళ్లడం జరిగిందని ఉదయ ప్రాంతంలో నివాసం ఉంటున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెపీకే రాము ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పలు దోపిడీ సంఘటన కూడా చోటు చేసుకున్నాయన్నారు. రాత్రి 8 గంటలు అయితే ఆకతాయిలు ఆ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇదే విషయమై తాను పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. కొంతమంది గుర్తుతెలియని యువకులను ప్రశ్నించగా.. తిట్టుకుంటూ పక్కకు వెళ్లి తాము నిద్రపోయాక తన కిటికీల గ్లాసులను రాళ్లతో పగలగొట్టి పరారయ్యారన్నారు. కోట ప్రాంతంలో ఇటీవల కాలంగా అకతాయుల వికృత చేష్టలు, చైన్ స్నాచింగ్ తదితర దోపిడీలకు పాల్పడుతున్నారని స్థానికులు వాపోయారు. చీకటి పడితే బయటకు రాని పరిస్థితి దాపురించిందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఉండగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని, పాత పోలీస్ స్టేషన్ భవనంలో సిబ్బందిని నియమించి శాంతి భద్రతల పర్యవేక్ష ణకు బాగుంటుందని చెప్పిన పోలీసు అధికారులు పట్టించు కోలేదన్నారు. చిన్న చిన్న సందులు కలిగిన కోటవీధిలో ఇలాంటి దోపిడీ సంఘటనలకు దుండగులు పాల్పడుతూ సులభంగా తప్పించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు రాత్రి వేళల్లో కోట నిఘా పెట్టి ఆకతాయిలను నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా హిందూపురం పట్టణంలో ప్రభుత్వ బాలికల ఎస్సీ, బీసీ కళాశాల వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉండడం వల్ల విద్యార్థినులకు సరైన సౌకర్యాలు కల్పించలేక పోతున్నారని, దీంతో విద్యార్థినిలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆయా వసతి గృహాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు నరసింహమూర్తి, మంజునాథ్ పాల్గొన్నారు.దరం అందజేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేను సన్మానించి ఈ మేరకు చెక్కును అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం విరాళ అందించడం పట్ల ఎమ్మెల్యే విద్యాసంస్థల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ అధికారి రఘు, సంజీవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ లు పాల్గొన్నారు.

# సిరి వరం చేపల చెరువు వేలం

## గత ఏడాది కంటే లక్ష రూపాయలు అధికం

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని సిరివరం, మానేపల్లి చేపల చెరువు ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం పాటలో పాల్గొనేవారు అధిక సంఖ్యలో ధరావద్దు చెల్లించారు. ఉదయం 11 గంటలకు వేలం పాట ప్రారంభం అయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల పదివేల రూపాయలకు సిరివరం గ్రామానికి చెందిన క్రిష్టప్ప చేపల చెరువును దక్కించుకున్నారు. గత ఏడాది కేవలం లక్ష రూపాయలకే వేలంపాట ముగిసింది. ఈయడాది వేలంపాటదారులు పెరగడంతో రెండు లక్షల పదివేల రూపాయలకు సిరివరం చేపల చెరువును సిరివరం గ్రామానికి చెందిన క్రిష్టప్ప దక్కించుకొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేత్రావతి కార్యదర్శులు మల్లికార్జున, సాయి ప్రసాద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులు

## పదవ తరగతిలో ఉత్తీర్ణత పెంచడమే లక్ష్యం

ప్రజా భూమి, లేపాక్షి:




మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇళ్లకు సంబంధిత ఉపాధ్యాయులు వెళుతున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో వారి పిల్లల విషయమై చర్చించారు. పాఠశాల సమయంలో పాఠాలు చెప్పడంతో పాటు విద్యార్థులను చదివిస్తున్నామన్నారు. పాఠశాల నుండి ఇంటికి వచ్చిన సమయంలో తమ పిల్లలను ఉదయం సాయంకాలం వేళల్లో బయటకు వెళ్ళనివ్వకుండా ఇంట్లో చదివించాలని సూచించారు. ఆ విధంగా చేస్తేనే విద్యార్థులకు మార్కులు పెరగడంతో పాటు ఉత్తీర్ణత శాతం కూడా పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వారు సూచించారు. అదేవిధంగా పాఠశాలలు పదో తరగతిలో పిల్లల గ్రేడింగును కూడా తల్లిదండ్రులకు డి గ్రేడ్ లో ఉన్న విద్యార్థుల విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదలకు సరిపడా నివేశిత స్థలాలు ఇవ్వండి

## - జిల్లా సిపిఐ కార్యదర్శి జాఫర్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



పేద ప్రజలకు పట్టణాలు, గ్రామాలలో నివాసానికి సరిపడా నివేశిత స్థలాలు ఇవ్వాలని అనంతపురము జిల్లా సిపిఐ కార్యదర్శి జాఫర్ ప్రభుత్వాన్ని డిమాంట్లాడారు. గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్లస్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇవ్వాలని జనవరి 17న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించడాన్ని జాఫర్ స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. విజయవాడలోని సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో 26 జిల్లాల కార్యదర్శులు, పట్టణ కార్యదర్శులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య ఆఫీస్ బెర్ల సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మూడు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు. ఈ విషయాలపై ఒక కార్యచరణ కూడా రూపుదిద్దించి, దానికి రాష్ట్ర పార్టీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రధాన అంశంగా గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, గాను మూడు సెంట్లుగా, పట్టణాల్లో 1 సెంటు రెండు సెంట్లుగా చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ.4లక్షల నుంచి పెరిగిన ధరల దృష్టిలో పెట్టుకుని రూ.5 లక్షలకు పెంచాలన్నారు. 10 సంవత్సరాల కాలం పాటు నివాసముంటున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, దరఖాస్తులు పూర్తి చేసి కలెక్టరేట్ కార్యాలయంలో ఇవ్వడం జరిగిందన్నారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఇంటి పట్టాలు దరఖాస్తులు పూర్తి చేసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. 'రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దుచేయాలి! పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాలను ప్రభుత్వమే భరించాలి. గత సీఎం జగన్మోహన్రెడ్డి ప్రభుత్వ హయాంలో అదానీ కంపెనీలతో రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో పెద్దఎత్తున అవినీతి జరిగిందనేది సిపిఐ ముందునుండీ ఆరోపించింది. దీనిపై అక్టోబర్ 24వ తేదీన న్యూయార్క్ ఈస్ట్రన్ డిస్ట్రిక్ట్ కోర్టులో కేసు నమోదైంది. ఆంధ్రప్రదేశ్లో రూ.1750 కోట్లు లంచాలుగా ముట్టజెప్పడం ద్వారా లబ్దిపొందినట్లు కూడా చెబుతున్నారు. చివరికి అమెరికాలోని న్యూయార్క్ ఈస్ట్రన్ డిస్ట్రిక్ట్ కోర్టులో కేసు నమోదయ్యిందంటే అదానీ అవినీతి పర్వం పరాకాష్టకు చేరింది.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అదానీతో జగన్ సర్కార్ చేసుకున్న చీకటి ఒప్పందాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అదానీ కుంభకోణంలో అవినీతికి పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత వైసిపి ప్రభుత్వం అదానీ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దుచేయాలి. పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ "పదేపదే అంబేద్కర్ అని ఎందుకంటారు?అంబేద్కర్కు బదులు ఏ హిందూ దేవుడినైనా తలచుకుంటే స్వర్గానికి వెళ్తారు" అని వ్యాఖ్యానించడం దుర్మార్గమని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను కించపరుస్తూ ఆయన మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, సి. మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677